శివరామ క్షేత్రం నూతన చైర్మన్ గోనె రవీందర్ ఏకగ్రీవం

శివరామ క్షేత్రంలో నూతన కమిటీ ప్రత్యేక పూజలు

ఖానాపురం, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి):

మండలంలోని ధర్మారావుపేట గ్రామంలోని శివరామ క్షేత్రం ఆలయ చైర్మన్ గా గోనె రవీందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గ్రామ ఆలయ బాధ్యులు తెలిపారు. అనంతరం కమిటీని ఎన్నుకున్నారు. ఆలయ చైర్మన్ గోనె రవీందర్, వైస్ చైర్మన్ లింగబత్తుల యాకసాయన్న, ప్రధాన కార్యదర్శి చెంచల లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి జినుకల అశోక్,కోశాధికారి కర్రె రమేష్, గౌరవ అధ్యక్షులు గ్రామ ప్రథమ పౌరుడు మాడ్రాజు వెంకన్న, గౌరవ సభ్యులు సొసైటీ చైర్ పర్సన్ వల్లే శ్రీనివాస్ యాదవ్, ఉప సర్పంచ్ కొనుకటి రాజు, ముఖ్య కార్యవర్గ సభ్యులు చెట్టే కుమారస్వామి, కొండ వెంకటేశ్వర్లు, ధరంశోతు బాలు, పడకంటి జలేంద్రాచారి,పెరుమాండ్ల సత్యం, బుద్దె తిరుపతి, కేళ్లపు శంకరయ్య, అలువాల మదన్ కుమార్, ఇంతలా సోమ నరసయ్య, కోదాటి వెంకటేశ్వరరావు, జంగిలి వెంకటేశ్వర్లును ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం నూతన కమిటీకి ఆలయ అర్చకుడు అన్వేష్ శాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నూతన చైర్మన్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కమిటీతో కలిసి నా వంతు సహాయ సహకార అందిస్తూ ఆలయాన్ని అభివృద్ధి చేస్తూ ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని తెలుపుతూ ఆలయంలో మిగిలి ఉన్న పనులను కమిటీ గ్రామస్తులతో కలిసి పూర్తి చేస్తామని చైర్మన్ తెలిపారు.

నషా ముక్త్ యువ వికసిత్ భారత్ అవగాహన కార్యక్రమ పోస్టర్లు విడుదల

మహబూబాబాద్, అక్టోబర్.30 (వుదయం జిల్లా ప్రతినిధి):

శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం, మహబూబాబాద్ నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్* ప్రగతి గ్రామీణ అభివృద్ధి సంఘం అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో రూపొందించిన“నషా ముక్త్ యువ వికసిత్ భారత్” అవగాహన కార్యక్రమ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ మాట్లాడుతూ, యువత మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు, ఇతర వ్యసనాలకు దూరంగా ఉండాలని, వాటి వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, సామాజిక దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అవగాహన కార్యక్రమాల ద్వారా మహబూబాబాద్ జిల్లాను నషా ముక్త్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో డిప్యూటీ డెమో రాజకుమార్, సి.హెచ్.ఓ జ్ఞాన సుందరి, భాగ్యలక్ష్మి, సూపరింటెండెంట్ ప్రసాద్ పాల్గొన్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా వాలీబాల్ పోటీలకు ఆర్డీఎఫ్ విద్యార్థి ఎంపిక

అండర్–17 విభాగంలో ప్రతిభ చాటిన ఎర్రం సిద్ధార్థ

విద్యార్థిని అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్ ఆడెపు జనార్ధన్

పర్వతగిరి, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి):

ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు పర్వతగిరి మండలం కల్లెడలోని ఆర్డీఎఫ్ వనితా అచ్చుతా పాయి విద్యాలయ జూనియర్ కళాశాల విద్యార్థి ఎర్రం సిద్ధార్థ ఎంపికయ్యాడు. ఈ నెల 28న ఓ సిటీ, వరంగల్‌లో నిర్వహించిన అండర్-17 వాలీబాల్ టోర్నమెంట్-సెలక్షన్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించాడు. కళాశాలలో ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సిద్ధార్థ ఈ నెల 31న హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని జిల్లా జట్టు తరఫున ఆడనున్నాడు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆడెపు జనార్ధన్ విద్యార్థిని అభినందించి, జిల్లా స్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎ. రాజు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సతీష్, అధ్యాపకులు జయశంకర్, మహేశ్వర్, సైదులు, సంతోష్, దంజ్య, గుంషావళి, ప్రవీణ్, శ్రీలత, ధనలక్ష్మి,వేణు,కిషన్, మోహన్ రెడ్డి, తిరుమల,పిడి బి.రాజు తదితరులు పాల్గొన్నారు.

సూర మల్లయ్య ప్రథమ వర్ధంతి పూలమాలతో నివాళులు

*** మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఎం.మనోజ్ గౌడ్**

*** మాజీ ఏఎంసీ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం గౌడ్**

పర్వతగిరి ,అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి):

పర్వతగిరి మండలం గోపనపెల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ సూర అశోక్, మాజీ ఎంపీటీసీ సూర రమేష్ తండ్రి సూర మల్లయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఎం. మనోజ్ గౌడ్ ,ఏఎంసీ మాజీ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సూర మల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గోపనపెల్లి బిఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు నాంపల్లి సంపత్, గ్రామ పార్టీ అధ్యక్షులు బోయిని రవీందర్, వార్డు సభ్యులు కవిత రాజు,బోయిని రమేష్ బెల్లం వినోద్,గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకున్న మంత్రి శ్రీధర్ బాబు

భూపాలపల్లి :అక్టోబర్ 30 (వుదయం విలేకరి):

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం రేగొండ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కోటంచ శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి చేరుకున్న మంత్రికి అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య మంత్రికి వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలు, శేష వస్త్రాన్ని బహూకరించి స్వామివారి చిత్రపటాన్ని అందజేసి ఆశీర్వదించారు. అంతకుముందు ఆలయ పరిసరాల్లో నూతనంగా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌ను మంత్రి పరిశీలించారు. కాంప్లెక్స్ నిర్మాణం, నిర్వహణ, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆలయ కమిటీ చైర్మన్ సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజాబాబు, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

దళిత ఎంపీ అనే కారణంతోనే గడ్డం వంశీకి అవమానమా?

ఎంపీ పర్యటనలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనే స్వేచ్ఛ లేదా?

జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 30 (వుదయం జిల్లా ప్రతినిధి):

దళిత ఎంపీ అనే కారణంతోనే ఎంపీ గడ్డం వంశీకృష్ణను మంథని నియోజకవర్గంలో అవమానిస్తున్నారా? కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీ వంశీ పర్యటిస్తే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనే స్వేచ్ఛ, హక్కు లేదా? అని మాల మహానాడు నాయకులు దీకొండ మల్లేష్, మేరుగ శేఖర్, కాంగ్రెస్ నాయకుడు గడ్డం ఫ్యామిలీ అభిమాని గోపాలరావు మండిపడ్డారు. శుక్రవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఆదివాసి భవన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ ఇటీవల మంథని నియోజకవర్గంలోని కొయ్యూరు, వల్లెం కుంట గ్రామాలను సందర్శించారని, ఆ సందర్భంగా ఆయన వెంట ఉన్న స్థానిక కాంగ్రెస్ నాయకులను సస్పెండ్ చేయడం అత్యంత బాధాకరమని అన్నారు. దళిత బిడ్డ కాబట్టే ఆయన వెంట తిరిగినందుకు సస్పెండ్ చేశారా అని ప్రశ్నించారు.ఆ గ్రామాలకు వచ్చిన దళిత బిడ్డ వంశీకృష్ణ ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.20 లక్షలు, రోడ్డు నిర్మాణానికి రూ.20 లక్షలు, మొత్తం రూ.40 లక్షలు మంజూరు చేసి వెళ్లారన్నారు. తెలంగాణ గడ్డపై బడుగు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం దివంగత నేత, మాజీ కేంద్ర మంత్రి జి. వెంకటస్వామి (కాకా) చేసిన నిస్వార్థ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. కాకా కుటుంబానికి 130 సంవత్సరాల చారిత్రక నేపథ్యం ఉందని, ఈ ప్రాంతంలో కాకా కుటుంబాన్ని ప్రేమతో అభిమానించే వారు ఎంతో మంది ఉన్నారని గుర్తుచేశారు. గతంలో కాకా ఉన్నప్పటి నుండి నేటి వరకు విశాఖచారి ట్రస్ట్ ద్వారా ఎన్నో బోర్వెల్స్, పాఠశాలలకు పుస్తకాలు, పాఠశాల సామాగ్రి పంపిణీ చేస్తూ నిస్వార్థ సేవ అందిస్తున్న కాకా కుటుంబానికి, వారి అనుచరులకు కాంగ్రెస్ పార్టీ నుండి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు. తరతరాలుగా పార్టీ సిద్ధాంతాలను నమ్ముకుని, కష్టకాలంలోనూ కాంగ్రెస్ వెన్నంటి నిలిచిన వర్గాలను, వారి ప్రతినిధులను ఇలా నిరాదరణకు గురిచేయడం సంస్థాగతంగా పార్టీకే నష్టదాయకమని హెచ్చరించారు. సొంత పార్టీ ఎంపీ నియోజకవర్గానికి వచ్చినప్పుడు స్వాగతం పలికినందుకు కార్యకర్తలను బలిపశువులను చేయడం వల్ల క్షేత్రస్థాయి శ్రేణుల్లో తీవ్ర నైరాశ్యం అలుముకుంటుందని తెలిపారు. ఇటీవల జరిగిన ఫ్లెక్సీల ఏర్పాటులో కనీసం స్థానిక ఎంపీ వంశీ ఫోటో కూడా ముద్రించకపోవడం దారుణమని, ఎంపీ దళితుడు అనే కారణంతోనే ఫోటోలు పెట్టడం లేదా అని ప్రశ్నించారు. ప్రతి ఫ్లెక్సీలో ఎంపీ ఫోటో విధిగా ఉండాలని, లేనియెడల పక్షపాత వైఖరిపై ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకుడు పత్తి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

వడ్లకొండ ,రోల్లకల్ గ్రామాల లో వీబీ-జీ రామ్ జీ పనులపరిశీలన

జిల్లా ప్రాజెక్టు అధికారి నాగ పద్మజ

కూలీల సమీకరణ పెంచి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచన

పర్వతగిరి , అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి):

పర్వతగిరి మండలం వడ్లకొండ రోల్లకల్ గ్రామాల లో కొనసాగుతున్న వీబీజీ రామ్ జీ పథకం పనులను జిల్లా ప్రాజెక్టు అధికారి (డీఆర్డీఓ) నాగ పద్మజ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. లేబర్ రిపోర్ట్ తక్కువ ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ ల పైన తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు . వ్యవసాయ పనులు లేనందున ఫీల్డ్ అసిస్టెంట్లు అన్ని గ్రామాల్లో కనీసం 100 మంది కూలీలకు పనులు కల్పించాలని ఆదేశించారు. లేనిపక్షంలో ఫీల్డ్ అసిస్టెంట్ ల పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇంటింటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, కమ్యూనిటీ గుంతలు, వివో బిల్డింగ్స్ 10 రోజులలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వర్షపు నీటిని పొలాల్లోనే నిల్వ చేసుకోవడానికి ఫామ్ పాండ్స్ ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి ఒక్క రైతు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు తక్కువగా ఉన్నందున ఉపాధి హామీ/వీబీజీ రామ్ జీ పథకం కింద కూలీలు ఎక్కువ సంఖ్యలో పనులకు హాజరై ఉపాధి పొందాలని కోరారు. గ్రామ మ్యాప్‌ను పరిశీలించి, గ్రామ అభివృద్ధి పనుల ప్రణాళికను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ మ్యాప్‌ను రూపొందించిన తీరును ఎంపీడీవో శంకర్ నాయక్ ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎంపీడీవో శంకర్ నాయక్, ఏపీవో సుశీల్ కుమార్,క్లస్టర్ టీఏ సురేష్ ,గ్రామపంచాయతీ కార్యదర్శి లు వాణి ,భూక్య సుమన్, గ్రామ సర్పంచ్ లు డెక్క సునీత కుమారస్వామి దేవి మంగ్యా నాయక్, వడ్లకొండ ఉప సర్పంచ్ బాల్లే రాజు ,రోల్లకల్ ఉప సర్పంచ్ కొత్తూరు ప్రశాంత్ , అసిస్టెంట్ రజిత ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలి

ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మాదిగ

వర్ధన్నపేట , అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి):

వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజక వర్గ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షులు చాడ కరుణాకర్ మాదిగ అధ్యక్షతన పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ రెండు రోజుల క్రితం జిల్లా అధికార యంత్రాంగం కరువు మండలాలను ప్రకటించిన నమోదు లిస్టులో వర్ధన్నపేట మండలం లేకపోవడం చాలా బాధాకరమైన విషయమని భావించడం జరిగింది ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారయంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకొని తక్షణ స్పందించి వర్ధన్నపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి వర్ధన్నపేట రైతులకు మరియు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణ పేదలందరికీ భౌగోళికంగా మండలంలో ఉండబడిన అన్ని వర్గాల ప్రజానీకం అందరికీ పక్షాన నిలబడతారని ఆశాభావం వ్యక్తం చేస్తూ వర్ధన్నపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా సీనియర్ నాయకులు మరుపట్ల అంజయ్య మాదిగ , ఎంఎస్పి వర్ధన్నపేట మండల అధ్యక్షులు ముత్యాల మల్లేష్ మాదిగ , ఎంఎస్పి మండల అధికారి ప్రతినిధి బిర్రు బిక్షపతి మాదిగ , ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి బిర్రు రవీందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు దుబ్బ ఎల్లయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు

చేనేత కార్మికులకు ఉపాధి, ఆర్థిక భరోసా కల్పించేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి.

నాగారం చేనేత సహకార సంఘం నూతన కార్పెట్ ఉత్పత్తులను ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి):

చేనేత కార్మికుల అభ్యున్నతికి, వారికి ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ఆర్థిక భరోసా అందించేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. మండలం నాగారం గ్రామంలోని చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి మరియు విక్రయ సంఘం లిమిటెడ్ కార్యాలయంలో సంఘం ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన కార్పెట్ ఉత్పత్తులను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేనేత రంగం మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని, చేనేత కార్మికుల శ్రమ, నైపుణ్యంతో రూపొందించే ఉత్పత్తులకు ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొన్నారు. చేనేత రంగాన్ని మరింత అభివృద్ధి చేసి కార్మికులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సహకార సంఘాలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో నూతన ఎన్నికలు నిర్వహించిందని తెలిపారు. సహకార వ్యవస్థలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందిస్తూ సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని వెల్లడించారు. చేనేత కార్మికులు సంప్రదాయ ఉత్పత్తులతో పాటు ఆధునిక అవసరాలకు అనుగుణంగా నూతన ఉత్పత్తుల తయారీలో ముందుకు సాగాలని, మారుతున్న మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

నాగారం చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో నూతన కార్పెట్ ఉత్పత్తుల తయారీ ప్రారంభం కావడం అభినందనీయమని పేర్కొన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం, సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.

మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడిగా చెవ్వ కాశీనాథం

బీసీల అభ్యున్నతికి కృషి చేస్తా

పదవి అప్పగించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డికి కృతజ్ఞతలు..

రాయపర్తి, అక్టోబర్ (వుదయం ప్రతినిధి):

రాయపర్తి మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడిగా చెవ్వ కాశినాదం కు బాధ్యతలు అప్పగించిన పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డికి నూతన అధ్యక్షుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా చెవ్వ కాసినాదం మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నానన్నారు.తనకు ఈ పదవి రావడానికి సహకరించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, నియోజకవర్గ స్థాయి నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ బీసీల హక్కుల సాధనకు, సంక్షేమానికి, అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తల సహకారంతో అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు.

హైస్కూల్‌లో సామూహిక ఇంకుడు గుంత పనులు

ముగ్గు పోసి పనులను ప్రారంభించిన సర్పంచ్ చిదురు శంకర్

ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో తీవ్ర నీటి సంక్షోభం!

నీటిని పొదుపు చేయడమే కాదు.. ప్రతి ఒక్కరూ చెట్టును నాటాలి.

*** భవిష్యత్ తరాల మనుగడ కోసం ఇప్పటి నుంచే మేల్కొనాలి - సర్పంచ్ చీదురు శంకర్**

పర్వతగిరి ,అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి):

పర్వతగిరి గ్రామంలో భూగర్భ జలాల మట్టాన్ని పెంపొందించడం, వర్షపు నీటిని సంరక్షించడం లక్ష్యంగా పర్వతగిరి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో హైస్కూల్ ఆవరణలో సామూహిక ఇంకుడు గుంత నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిదురు శంకర్ ముగ్గు పోసి పనులను ప్రారంభించారు. వర్షపు నీరు వృథా కాకుండా ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి ఇంకేలా చర్యలు చేపడితే భూగర్భ జలమట్టం పెరుగుతుందని ఆయన తెలిపారు. నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.వాతావరణ మార్పులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, అడవుల విస్తీర్ణం తగ్గిపోవడం, భూగర్భ జలాల విచ్చలవిడిగా వినియోగం వంటి పరిణామాలు భవిష్యత్తులో మానవ మనుగడకు సవాలుగా మారే ప్రమాదం ఉందని సర్పంచ్ చీదురు శంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. తాగునీటి కోసం అల్లాడే పరిస్థితులు రాకుండా ఇప్పుడే చర్యలు తీసుకోవాలి. ప్రస్తుత పరిస్థితుల్లో నీటిని వృథా చేయవద్దంటూ ప్రభుత్వం, అధికారులు చేస్తున్న ప్రచారం అభినందనీయమని సర్పంచ్ చీదురు శంకర్ అన్నారు.

భవిష్యత్తులో పట్టణాలు, గ్రామాల్లో ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

నీటిని పొదుపు చేయడం ఒక బాధ్యత.. చెట్లను పెంచడం మరో మహత్తర బాధ్యత!

“ఉన్న నీటిని పొదుపుగా వాడుకోవాలని చెబుతున్నాం. మరి భవిష్యత్తులో నీటి లభ్యత పెరిగేలా ఏం చేస్తున్నాం? అన్నాన్ని పొదుపుగా తినడం ఎంత ముఖ్యమో, రేపటి కోసం పంటను పండించడం కూడా అంతే ముఖ్యం. అలాగే నీటిని కాపాడుకోవడం ఎంత అవసరమో, ప్రకృతిని సంరక్షించడం కూడా అంతే అవసరం” అని ఆయన అభిప్రాయపడ్డారు.

చెట్లు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో, కార్బన్ డైఆక్సైడ్‌ను గ్రహించడంలో, నేల కోతను తగ్గించడంలో, నీరు నేలలోకి ఇంకేందుకు అనుకూల పరిస్థితులు కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు.

ప్రతి ఇంటికి ఒక చెట్టు.. ప్రతి పాఠశాలకు పచ్చని బాధ్యత!

ప్రతి ఇంటి ఆవరణలో, ప్రతి పాఠశాలలో, అవకాశం ఉన్న ప్రతి కొత్త భవన ప్రాంగణంలో కనీసం ఒకటి లేదా రెండు మొక్కలు నాటి, వాటిని సంరక్షించే విధానాన్ని ప్రోత్సహించాలని చీదురు శంకర్ ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.మొక్కలు నాటిన తర్వాత వాటిని పట్టించుకోకుండా వదిలేయడం వల్ల ఆశించిన ప్రయోజనం ఉండదని, కనీసం మూడేళ్లపాటు మొక్కలు బతికేలా సంరక్షణ బాధ్యతను నిర్ధారించే విధానం అవసరమని పేర్కొన్నారు. స్థానిక పరిస్థితులకు అనువైన, తక్కువ నీటితో పెరిగే చెట్లను ఎంపిక చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రఘు, ఉప సర్పంచ్ అనితా రమేష్, వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థినుల భద్రతకు అవగాహనే తొలి అడుగు

లైంగిక వేధింపులనివారణపై.. ఆర్డీఎఫ్ కళాశాలలో అవగాహన కార్యక్రమం

***అన్యాయాన్ని మౌనంగా భరించవద్దు.. ధైర్యంగా ఎదుర్కొని ఫిర్యాదు చేయాలి: ఏసీపీ వెంకటేశ్**

పర్వతగిరి, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి):

విద్యార్థినులు తమ హక్కులు, భద్రత పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడితే భయపడకుండా ధైర్యంగా ఎదుర్కొని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని ఏసీపీ వెంకటేశ్ సూచించారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలోని ఆర్డీఎఫ్-వనితా అచ్చుతా పాయి విద్యాలయ జూనియర్ కళాశాలలో శుక్రవారం లైంగిక వేధింపుల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏసీపీ వెంకటేశ్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

వేధింపులను సహించవద్దు.. ధైర్యంగా ఫిర్యాదు చేయండి

ఈ సందర్భంగా ఏసీపీ వెంకటేశ్ మాట్లాడుతూ మహిళలు, బాలికల భద్రతకు చట్టాలు రక్షణ కల్పిస్తున్నాయని, వాటిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, అనుచితంగా మాట్లాడినా లేదా ఇబ్బందులకు గురిచేసినా మౌనంగా ఉండకూడదని సూచించారు. అలాంటి విషయాలను వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు.

ఆత్మవిశ్వాసంతో లక్ష్యాల వైపు అడుగులు వేయాలి.

విద్యార్థినులు చదువుతో పాటు ఆత్మవిశ్వాసం, ధైర్యం, క్రమశిక్షణను అలవర్చుకోవాలని ఏసీపీ సూచించారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, ఆలోచనాత్మకంగా నిర్ణయాలు తీసుకుంటూ తమ లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు సాగాలని ప్రోత్సహించారు.

విద్యార్థులకు భరోసా కల్పించడమే కార్యక్రమ లక్ష్యం

కళాశాల ప్రిన్సిపాల్ ఆడెపు జనార్ధన్ మాట్లాడుతూ విద్యార్థులకు సురక్షితమైన, భయరహిత విద్యా వాతావరణాన్ని కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో ధైర్యాన్ని పెంపొందించడంతో పాటు మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎస్సై రాజ్ కుమార్, ఆర్డీఎఫ్ హైస్కూల్ అసిస్టెంట్ హెడ్‌మాస్టర్ సంతోష్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎ. రాజు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సతీష్,అధ్యాపకులు జయశంకర్, మహేశ్వర్, సైదులు, సంతోష్, దంజ్య, గుంషావళి, ప్రవీణ్, శ్రీలత, ధనలక్ష్మి, వేణు, కిషన్, మోహన్ రెడ్డి, తిరుమల, పీడీ బి. రాజు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఎమ్మార్పీఎస్ జెండా కర్ర తొలగించి ఫ్లెక్సీలను ఏర్పాటు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలీ

ఎమ్మార్పీఎస్ మండల నాయకుల డిమాండ్

భూపాలపల్లి అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి) :

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జెండా తొలగించి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫ్లెక్సీ ఏర్పాటు చేయడంపై టేకుమట్ల స్టేషన్ ఇంచార్జ్ రాజమౌళికి మరియు ఆఫీస్ సీనియర్ ఆపరేటర్ సంపత్ కి పిటిషన్ ఇవ్వడం జరిగింది తదనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ మాట్లాడుతూ దళితుల ఆత్మగౌరవానికి సంబంధించినటువంటి జెండా తీసివేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫ్లెక్సీ పెట్టడం దుర్మార్గమైన చర్య అని వారు అన్నారు దళితుల ఆత్మగౌరమైనటువంటి జెండా తీసివేయడం ఎంఆర్పిఎస్ నాయకుల మనోభావాలకును కించపరుస్తూ చేస్తున్న చర్యలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ దళితుల ఆత్మగౌరవానికి భంగం కలవకుండా మండల అధికారులు చొరవ తీసుకోవాలని వారు అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిత్యం దళితులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని ఈ దాడులను అరికట్టే విషయంలో చట్టపరమైన చర్యలు అధికారులు తీసుకొని ఎడల ఈ మండలంలో ఉన్నటువంటి దళిత సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాం రాంచందర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు రేణికుంట్ల శంకర్ మాదిగ,ఎం ఎస్ పి మండల అధ్యక్షులు మాదుగుల వీరయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ ర్యాలీకి నర్సంపేట కాంగ్రెస్ నేతల పయనం

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల సాంబయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి చిట్యాల తిరుపతిరెడ్డి.

వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి అక్టోబర్ 30.

కాంగ్రెస్ పార్టీ జాతీయ మాజీ అధ్యక్షుడు, లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించనున్న ఓట్ చోరీ వ్యతిరేక ర్యాలీలో పాల్గొనేందుకు నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఢిల్లీకి బయలుదేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల సాంబయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి చిట్యాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఓట్ల చోరీ జరుగుతోందని, ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ ప్రతిపక్ష పార్టీలను అణచివేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కుల సంరక్షణ కోసం ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచనల మేరకు నియోజకవర్గం నుంచి సుమారు 150 మంది ముఖ్య నాయకులు వివిధ రైళ్ల ద్వారా ఢిల్లీకి బయలుదేరుతున్నట్లు వెల్లడించారు. ఓటు హక్కుల పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాలోతు చరణ్ సింగ్, నర్సంపేట కౌన్సిలర్ మాత్రు రాథోడ్, పీఏసీఎస్ చైర్మన్ రఘుపతిరావు, నల్లబెల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఇస్తార్ శేఖర్, నందిగామ సర్పంచ్ భాస్కర్, మాజీ ఎంపీటీసీ రవీందర్, నర్సంపేట పట్టణ కమిటీ సభ్యుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, 22వ డివిజన్ అధ్యక్షుడు కోయ్యడి కిరణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు దూలపల్లి రవీందర్ రావు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమం

ధర్మసాగర్ అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి) :

ఈరోజు జాతీయ కుష్టు నిర్మూలనలో భాగంగా హనుమకొండ జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఏ. అప్పయ్య ఆదేశానుసారం 22 అక్టోబర్ 2026 రోజు నుండి 4 నవంబర్ 26 వరకు ఇంటింటి సర్వే గ్రామంలో ఉండబడే ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు సమూహాతో ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు చర్మం పైన వచ్చుచున్నటువంటి మచ్చల గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులను పరీక్షించే అటువంటి ఒక నూతన కార్యక్రమం జరుగుతున్నది కావున ఈ కార్యక్రమానికి కుటుంబ సభ్యులు గ్రామంలో ఉండబడేటటు వంటి గ్రామ సర్పంచి, వార్డు మెంబర్లు, ప్రతి ఒక్కరు కూడా ఈ సర్వే చేస్తున్నటు వంటి ఆశలకి ఆరోగ్య కార్యకర్తలకి సహకరించాలని డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుపాక ఎల్లయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ వి సులోచన, హెల్త్ అసిస్టెంట్ కరుణాకర్, ఆశాలు సునీత, సునంద, నిర్మల ,భాగ్యమ్మ, లక్ష్మి ,రజిత, స్వరూప, స్వర్ణలత పాల్గొన్నారు.

సీట్లు, ఉద్యోగాలు, పదోన్నతుల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత
- జిల్లా అధ్యక్షుడు వద్దే రాజు ప్రధాన కార్యదర్శి చింత ఎల్లయ్య

నల్లగొండ జిల్లా అక్టోబర్ 30వుదయం ప్రతినిధి



నల్గొండ పట్టణ కేంద్రంలో విద్యా సంస్థల్లో సీట్ల కేటాయింపు, ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు, ఉద్యోగుల పదోన్నతుల్లో ఎస్సీ వర్గీకరణ ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ సంఘం నాయకులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఎస్సీ వర్గీకరణకు అనుగుణంగా అన్ని రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేసి, అర్హులైన వర్గాలకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మల్లెపాక వెంకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి సైదులు, ఎంఎస్సీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చింత యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లె కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు వద్దే రాజు, ప్రధాన కార్యదర్శి చింత ఎల్లయ్య తెలిపారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

- చండూరు మున్సిపల్ అధికారుల ఆకస్మిక తనిఖీలు
- రూ. 10 వేల జరిమానా విధింపు

చండూరు, అక్టోబర్ 30(వుదయం):

పట్టణంలోని చికెన్ షాపులు, సూపర్ మార్కెట్లు, రెస్టారెంట్లలో మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం ఆధ్వర్యంలో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాల్లో ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, గడువు ముగిసిన సరుకులను పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించని, పరిశుభ్రత లోపించిన పలు వ్యాపార సంస్థలకు రూ.10,000 జరిమానా విధించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడితే సహించేది లేదని హెచ్చరించారు. గడువు ముగిసిన ఆహార పదార్థాలు అమ్మరాదని, నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. శనివారం కిరాణా మర్చంట్ అసోసియేషన్‌తో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో మున్సిపల్ మేనేజర్ జి. రాములు, వార్డు ఆఫీసర్ శ్రీరాములు, పర్యావరణ ఇంజనీర్ అరవింద్ రెడ్డి, బిల్ కలెక్టర్లు మహేష్, రమేష్ పాల్గొన్నారు.

న్యూఢిల్లీలో నాగార్జునసాగర్ బాలభవన్ చిన్నారుల ప్రతిభ

జాతీయ బాలభవన్‌లో తిల్లాన కూచిపూడి నృత్య ప్రదర్శన

నల్గొండ జిల్లా అక్టోబర్ 30 వుదయం ప్రతినిధి

నల్గొండ పట్టణ కేంద్రంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని అక్టోబరు 30 నుంచి నవంబరు 1వ తేదీ వరకు న్యూఢిల్లీలోని నేషనల్ బాలభవన్‌లో నిర్వహిస్తున్న చిల్డ్రన్స్ అసెంబ్లీ అండ్ ఇంటిగ్రేషన్ క్యాంప్‌లో నాగార్జునసాగర్ బాలభవన్ విద్యార్థినులు తమ నృత్య ప్రతిభను చాటారు. అక్టోబరు 30న నిర్వహించిన కార్యక్రమంలో జి.సిరి, కె. నాధప్రియ, టి. అక్షిత సాయి, కె. రీతిక తిల్లాన కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. చిన్నారులు సంప్రదాయ కూచిపూడి నృత్యరీతిలో అద్భుతమైన అభినయంతో ప్రదర్శన ఇవ్వడం విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నేషనల్ బాలభవన్ డైరెక్టర్ ముక్తా అగర్వాల్, ఉప డైరెక్టర్ గుప్తా అగర్వాల్ చిన్నారులను అభినందించి ఆశీర్వదించారు. నాగార్జునసాగర్ బాలభవన్ విద్యార్థినులు జాతీయ స్థాయి వేదికపై తమ కళా ప్రతిభను ప్రదర్శించడం గర్వకారణమని బాలభవన్ పర్యవేక్షకులు పాలబిందెల బాలు తెలిపారు. చిన్నారులను అభినందించారు.

మానవత్వం చాటుకున్న ప్రధానోపాధ్యాయుడు

రూ. 30 వేలతో విద్యార్థులకు వైట్ డ్రెస్సుల అందజేత

చండూరు,అక్టోబర్ 30(వుదయం):

విద్యార్థులపై ఉన్న మమకారంతో ఓ ప్రధానోపాధ్యాయుడు తన ఉదారతను చాటుకున్నారు. చండూరు మండలం నెర్మట ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం దోటి మధుమోహన్ తన సొంత వేతనం నుంచి సుమారు రూ.30 వేలు వెచ్చించి విద్యార్థులకు వైట్ యూనిఫాంలు అందించారు. శుక్రవారం పాఠశాలలో ప్రభుత్వం సరఫరా చేసిన స్కూల్ డ్రెస్సులు, షూ, సాక్సలతో పాటు ఈ వైట్ డ్రెస్సులను గ్రామ సర్పంచ్ నారపాక వసంత ధనయ్య, కాంప్లెక్స్ హెచ్‌ఎం ఆర్.సరస్వతి చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. గతంలో కూడా హెచ్‌ఎం మధుమోహన్ కస్తూరి ఫౌండేషన్ ద్వారా రూ. 4 లక్షల వ్యయంతో పాఠశాల భవనానికి రంగులు, టాయిలెట్లు, వాల్ పెయింటింగ్స్ వేయించడమే కాకుండా, దివీస్ ఫార్మా సౌజన్యంతో వాటర్ ఫిల్టర్లు ఏర్పాటు చేయించారు. పాఠశాల అభివృద్ధికి ఆయన చూపిస్తున్న శ్రద్ధను గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్, తిరుమని సుధాకర్, పద్మ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నారపాక జయమ్మ, అటెండర్ రావుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఓటరుగా ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలి

న్యాయవాదులకు మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి విజ్ఞప్తి

నల్లగొండ జిల్లా అక్టోబర్ 30వుదయం ప్రతినిధి

నల్గొండ పట్టణ కేంద్రంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులంతా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి కోరారు. శుక్రవారం నల్లగొండ జిల్లా కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని న్యాయవాదులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో న్యాయవాదుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఉద్యమకారులు వివిధ కేసులు ఎదుర్కొన్న సమయంలో న్యాయవాదులు ఉచితంగా న్యాయసహాయం అందించారని గుర్తుచేశారు. ఉద్యమానికి న్యాయపరమైన సలహాలు, సూచనలు అందిస్తూ ప్రత్యేక రాష్ట్ర సాధనలో తమ వంతు కృషి చేశారని అన్నారు. ప్రస్తుత రాజకీయ, సామాజిక పరిస్థితులపై మేధావులైన న్యాయవాదులు ప్రజలకు వాస్తవాలను వివరించాలని కోరారు. త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిచయస్తులైన పట్టభద్రులను కూడా నమోదు చేయించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏనుగుల రాకేష్‌రెడ్డి గతంలో ఓటమి చెందినప్పటికీ యువత, నిరుద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్నారని తెలిపారు. ఈ ఎన్నికల్లో ఆయనకు న్యాయవాదులు మద్దతు అందించాలని కోరారు.

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, వారికి అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏ. సతీష్‌కుమార్, కార్యదర్శి అశోక్, సీనియర్ న్యాయవాదులు గుండె వెంకటేశ్వర్లు, మునగాల నారాయణ రావు, జి. జవహర్, సిరిగిరి వెంకట్‌రెడ్డి, లోడంగి గోవర్ధన్, కంచనపల్లి రవీందర్‌రావు, యడవెల్లి సింగిల్ విండో చైర్మన్ దోటి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్‌రెడ్డి, న్యాయవాదులు యాదగిరి, ప్రవీణ్‌కుమార్, ఏ. వెంకట్‌రెడ్డి, మంద నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

20 ఏళ్ల యువతికి బ్రెయిన్ స్ట్రోక్

- యశోదా వైద్యుల అధునాతన చికిత్సతో తప్పిన ప్రాణాపాయం
- కుడివైపు శరీరం చచ్చుబడటం.. మాట కోల్పోవడంతో ఆసుపత్రికి తరలింపు

నల్గొండ జిల్లా అక్టోబర్ 30 వుదయం ప్రతినిధి

నల్గొండ పట్టణ కేంద్రంలో శాలిని రెస్టారెంట్ యశోద హాస్పిటల్ యాజమాన్యం వారు ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో సాధారణంగా వృద్ధాప్యంలో వచ్చే బ్రెయిన్ స్ట్రోక్ ఓ 20 ఏళ్ల యువతిని తీవ్ర అస్వస్థతకు గురిచేసింది. అకస్మాత్తుగా మాట పడిపోవడంతోపాటు కుడిచేయి, కుడికాలు కదలకపోవడంతో కుటుంబ సభ్యులు ఆమెను హైదరాబాద్‌లోని మలక్‌పేట యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు అధునాతన వైద్య విధానాలతో సమగ్ర చికిత్స అందించి ప్రాణాపాయం నుంచి కాపాడారు. వైద్య పరీక్షల్లో యువతికి ఎడమవైపు యాంటీరియర్ సెరిబ్రల్ ఆర్టరీ (ఏసీఏ) పరిధిలో తీవ్రమైన ఇస్కీమిక్ స్ట్రోక్ వచ్చినట్లు గుర్తించారు. మెదడులోని ఫ్రంటోపారియటల్ ప్రాంతంలో దెబ్బతినడంతో మెదడు మధ్యరేఖ ఐదు మిల్లీమీటర్ల మేర కుడివైపునకు మారినట్లు స్కానింగ్‌లో వెల్లడైంది. ప్రారంభ పరీక్షల్లో కుడిచేయి, కుడికాలు కండరాల బలం పూర్తిగా తగ్గి 0/5గా నమోదైంది. మాట కోల్పోయిన పరిస్థితి (అఫేసియా) కూడా ఉన్నట్లు గుర్తించారు.

పొటాషియం స్థాయిలు తీవ్రంగా తగ్గుదల

యువతి పరిస్థితిని పరిశీలించిన వైద్యులు న్యూరో ఐసీయూలో ఉంచి నిరంతర పర్యవేక్షణలో చికిత్స అందించారు. రక్తంలో పొటాషియం స్థాయి అత్యంత ప్రమాదకరంగా లీటరుకు 1.8 మిల్లీమోల్స్‌కు పడిపోవడం, అధిక రక్తపోటు నియంత్రణలోకి రాకపోవడం, సోడియం స్థాయుల్లో హెచ్చుతగ్గులు కనిపించడంతో పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారింది. న్యూరోసర్జన్ పరిశీలన అనంతరం శస్త్రచికిత్స అవసరం లేదని నిర్ణయించి మందులు, ఇతర వైద్య విధానాలతో చికిత్స కొనసాగించారు.

వివిధ విభాగాల వైద్యుల సమన్వయంతో చికిత్స

న్యూరాలజీ, క్రిటికల్ కేర్, నెఫ్రాలజీ, ఎండోక్రైనాలజీ విభాగాల వైద్యులు సమన్వయంతో చికిత్స అందించారు. హార్మోన్ల సమస్యలపై అనుమానంతో ప్రత్యేక పరీక్షలు నిర్వహించినప్పటికీ కంజెనిటల్ అడ్రినల్ హైపర్‌ప్లాసియా, 17-ఆల్ఫా హైడ్రాక్సిలేస్ లోపం నిర్ధారణ కాలేదు. ఈ సందర్భంగా కన్సల్టెంట్ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ సూరిశెట్టి భరత్ కుమార్ మాట్లాడుతూ.. చిన్న వయసులోనే బ్రెయిన్ స్ట్రోక్ రావడానికి గల కారణాలను సమగ్రంగా పరిశీలించాల్సి ఉంటుందని, ఈ కేసులో స్ట్రోక్‌తోపాటు అధిక రక్తపోటు, ఎలక్ట్రోలైట్ల అసమతుల్యత ఉండటంతో అన్ని విభాగాల నిపుణుల సహకారంతో చికిత్స అందించినట్లు తెలిపారు.

కన్సల్టెంట్ ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ జయాదిత్య ఘోష్ మాట్లాడుతూ.. ఇటువంటి సంక్లిష్టమైన కేసుల్లో హార్మోన్ల సంబంధిత సమస్యలపై మరిన్ని పరీక్షలు అవసరమని పేర్కొన్నారు. సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డాక్టర్ బి. గేయానంద్ సుధీర్ మాట్లాడుతూ.. స్కానింగ్ ఫలితాలను పరిశీలించిన అనంతరం శస్త్రచికిత్సకు బదులుగా కన్జర్వేటివ్ వైద్య చికిత్సను సూచించినట్లు వివరించారు. చికిత్స అనంతరం యువతి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడటంతో పాటు రక్త ప్రసరణకు సంబంధించిన కీలక సూచికలు స్థిరపడటంతో ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేశారు. తదుపరి న్యూరలాజికల్ ఫాలోఅప్ కొనసాగించాలని వైద్యులు సూచించారు. వివిధ వైద్య విభాగాల నిపుణుల సమన్వయంతో క్లిష్టమైన కేసులకు సమగ్ర వైద్యం అందిస్తున్నామని యశోదా ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. శరీరంలో ఒకవైపు అకస్మాత్తుగా బలహీనత, మాట తడబడటం లేదా మాట పూర్తిగా రాకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వయసుతో సంబంధం లేకుండా వెంటనే అత్యవసర వైద్య చికిత్స పొందాలని వైద్యులు సూచించారు.

రాయగిరి కమాన్ వద్ద యాదాద్రి స్వాగత తోరణ నిర్మాణానికి పూజా కార్యక్రమం

పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా. వుదయం ప్రతినిధి

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి వచ్చే భక్తులు, సందర్శకులకు ఆహ్వానం పలికేలా భువనగిరిలోని రాయగిరి కమాన్ వద్ద నూతనంగా నిర్మించనున్న యాదాద్రి స్వాగత తోరణం నిర్మాణ పనులకు సంబంధించి నిర్వహించిన పూజా కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు, యాదాద్రి దేవస్థానం బోర్డు చైర్మన్ శ్రీ ఎం.ఎస్.ఎన్. రెడ్డి గారు మరియు పాలక మండలి సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వాగత తోరణ నిర్మాణ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా పూర్తికావాలని ఆకాంక్షించారు. యాదాద్రి ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చేలా, చైర్మన్ msn రెడ్డి గారు వారి సొంత నిధులతో స్వాగత తోరణం నిర్మాణం చేపట్టడం సంతోషకరమని పేర్కొన్నారు. యాదాద్రి క్షేత్ర ప్రాముఖ్యతకు, ఆధ్యాత్మిక వైభవానికి అనుగుణంగా ఈ స్వాగత తోరణం నిర్మాణం ఉండాలని, నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ ఛైర్పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి -రవికుమార్, వైస్ ఛైర్పర్సన్ పోతంశెట్టి మంజుల-వెంకటేశ్వర్లు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సేవాభావంతో సమాజ సేవకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి!

- ఆపదలో ఉన్న వారికి అండగా నివడమే నిజమైన సేవ ధర్మం
- తెలంగాణ సేవాభారతి ప్రాంత సేవా ప్రముఖ్ శివశంకర్

చర్ల, అక్టోబర్ 30: (వుదయం ప్రతినిధి)

ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకొని ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలని, దేశం కోసం, ధర్మం కోసం నిస్వార్థంగా పనిచేయాలని తెలంగాణ సేవాభారతి ప్రాంత సేవా ప్రముఖ్ శివశంకర్ పిలుపునిచ్చారు. నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్ తెలంగాణ, వనవాసీ కళ్యాణ పరిషత్, సేవాభారతి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ రామదాసు ఆరోగ్య సేవాయాత్ర ప్రారంభోత్సవం సందర్భంగా చర్లలోని కొమరం భీం విద్యార్థి నిలయంలో సేవాభారతి చర్ల మండల కార్యదర్శి కీర్తి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన వైద్య విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల నుంచి గిరిజన గ్రామాల్లో సేవలందించేందుకు 500 మంది వైద్య విద్యార్థులు ముందుకు రాగా, వారిలో 100 మందిని ఎంపిక చేసి చర్ల మండలంలోని 10 మారుమూల ఆదివాసీ గ్రామాల్లో మూడు రోజులపాటు ఉచిత వైద్య సేవలు అందించేందుకు సిద్ధం కావడం అభినందనీయమని అన్నారు. ఛత్రపతి శివాజీ, స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు వంటి మహనీయులు దేశం కోసం చేసిన త్యాగాలు, సేవలు నేటికీ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశం కోసం ఎంతోమంది ప్రాణత్యాగాలు చేసిన ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని అన్నారు. సమాజం కోసం పనిచేసే వారినే సమాజం గుర్తిస్తుందని, పేదలకు సేవ చేసినప్పుడే మానవ జీవితానికి నిజమైన సార్థకత చేకూరుతుందని తెలిపారు. కార్యక్రమంలో న్యూరో సర్జన్ డాక్టర్ నాగరాజు, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ సాయి సందీప్, వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రాంత మహిళా సహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలతతో పాటు ఖమ్మం, సిద్దిపేట, మహబూబాబాద్, నల్గొండ, భూపాలపల్లి, సూర్యాపేట, రంగారెడ్డి, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన 100 మంది వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

నల్లగొండలో ఆరు లైన్ల రహదారి

- రూ.20 కోట్లతో 3.5 కి.మీ. మేర విస్తరణ
- ఏడాదిలో నగర రూపురేఖలు మారుస్తాం: మేయర్ చైతన్య శ్రీనివాసరెడ్డి

నల్లగొండ, జిల్లా అక్టోబర్ 30, వుదయం ప్రతినిధి

నల్గొండ పట్టణ నగరంలో రహదారి సదుపాయాల మెరుగుదలలో భాగంగా సాగర్ రోడ్డులో ఆరు లైన్ల విస్తరణ పనులకు శ్రీకారం చుట్టారు. వైఎస్సార్ విగ్రహం నుంచి చర్లగౌరారం రోడ్డు వరకు సుమారు 3.5 కిలోమీటర్ల మేర చేపట్టనున్న ఈ పనులకు రూ.20 కోట్లు మంజూరయ్యాయి. శుక్రవారం నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి స్థానిక కార్పొరేటర్, కాంగ్రెస్ నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని డివిజన్లలో పార్టీలకతీతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. సాగర్ రోడ్డులో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్న సమాచారంతో ఇటీవల స్వయంగా పరిశీలించామని, ప్రమాదాల నివారణకు డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ విషయాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి ఆర్‌అండ్‌బీ శాఖ ద్వారా నిధులు మంజూరు చేశారని పేర్కొన్నారు. నగరంలో ఇప్పటికే కోట్లాది రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పానగల్ ఛాయా సోమేశ్వరాలయ అభివృద్ధికి రూ.20 కోట్లు కేటాయించారని, పానగల్ నుంచి డీఈఓ కార్యాలయం వరకు రహదారి విస్తరణ పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. బ్రహ్మంగారి గుట్ట, లతీఫ్ సాబ్ గుట్టలకు ఘాట్ రోడ్లు నిర్మించి పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలుగా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. నల్లగొండను స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, ఇందుకు మంత్రి సహకారం అందిస్తున్నారని తెలిపారు.

ఏడాదిలో మార్పు కనిపిస్తుంది

మాజీ జెడ్పీటీసీ గుమ్ముల మోహన్‌రెడ్డి మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్లగొండలో సుమారు రూ.2 వేల కోట్లతో వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. సాగర్ రోడ్డులో 3.5 కిలోమీటర్ల మేర ఆరు లైన్ల రహదారి నిర్మాణానికి రూ.20 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. ఏడాదిలో నగర రూపురేఖలు మారనున్నాయని పేర్కొన్నారు. అభివృద్ధి పనులు జరుగుతున్నా ప్రతిపక్షాలు సామాజిక మాధ్యమాల వేదికగా అసత్య ప్రచారాలు చేస్తున్నాయని విమర్శించారు. ప్రజలు వాటిని విశ్వసించే పరిస్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్ఫక్ అలీ అమేర్, మాజీ వైస్ ఛైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, స్థానిక కార్పొరేటర్ పాలకూరి సుమలత సంతోష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ జూకూరి రమేష్, కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

దమ్మపేట అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట పోలీస్ స్టేషన్ నందు పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా గౌరవ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పాల్వంచ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ సూచనల మేరకు అశ్వరావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో దమ్మపేట మండల పోలీస్ స్టేషన్ నందు రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది . ఇట్టి రక్తదాన శిబిరంలో రెండు మండలాలకు సంబంధించినటువంటి యువకులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దమ్మపేట మండలం మేజిస్ట్రేట్ భవాని , అశ్వరావుపేట ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ ఎం ఓ వివిధ గ్రామాల సర్పంచులు దమ్మపేట మరియు అశ్వరావుపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు, ఇట్టి కార్యక్రమంలో దాదాపు 62 యూనిట్ల రక్తము స్వీకరించడం జరిగింది.

వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం

యాదాద్రి భువనగిరి జిల్లా వుదయం ప్రతినిధి

భువనగిరి PACS ఆధ్వర్యంలో 14వ వార్డు హుస్నాబాద్ లో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన భువనగిరి PACS చైర్మన్ పక్కీర్ కొండల్ రెడ్డి ఈ సందర్భంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డ్ హుస్నాబాద్ కౌన్సిలర్ తుమ్మేటి పాండు యాదవ్, హరినాథ్ యాదవ్, వల్లపు సత్తయ్య, ఎల్ ఏ టి ధర్మారెడ్డి, అశోక్, శ్రీశైలం, రవి, ఇతర నాయకులు,రైతులు పాల్గొన్నారు.

వాసవి మాత దేవాలయంలో పేదలకు అన్నదానం

మధిర, అక్టోబర్,30, వుదయం, ప్రతినిధి:

మధిర పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో ప్రతి శుక్రవారం నిర్వహించే అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కీర్తిశేషులు కోమటి రాజేశం, రాజ్యం దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు కోమటి సుధాకర్, కోడలు లత,అల్లుడు హరిగోపాల్, కుమార్తె ఉమా ప్రణతి, మనవడు శ్యాం ప్రసాద్, మనవరాలు గాయత్రి ఆర్థిక సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ అన్నదానానికి మించిన దానం లేదని, అన్నం పరబ్రహ్మ స్వరూపమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజులు,వివాహ వార్షికోత్సవాల సందర్భంగా పేదలకు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇతరులను కూడా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చేనేత సహకార సంఘానికి అదనపు నిధులు మంజూరు చేయాలి

కలెక్టర్ బి. చంద్రశేఖర్‌కు ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ డైరెక్టర్ కర్నాటి వజ్రమ్మ వినతి

గట్టుప్పల్,అక్టోబర్ 30(వుదయం):

చేనేత సహకార సంఘం అభివృద్ధికి, చేనేత కార్మికుల సంక్షేమానికి క్యాష్ క్రెడిట్ కింద అదనపు నిధులు మంజూరు చేయాలని ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ డైరెక్టర్, చేనేత సంఘం అధ్యక్షురాలు కర్నాటి వజ్రమ్మ వెంకటేశం కోరారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ బి. చంద్రశేఖర్‌ను ఆయన చాంబర్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చేనేత రంగాన్ని నమ్ముకుని అనేక కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని, సంఘ కార్యకలాపాలు మరింత వేగవంతంగా సాగేందుకు, కార్మికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు తక్షణమే క్యాష్ క్రెడిట్ పరిమితిని పెంచి అదనపు నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. నిధుల కొరత వల్ల కార్మికులకు ఎదురవుతున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్, విషయాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం కార్యదర్శి దోర్నాల నరేందర్, నాయకుడు చిలుకూరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలకు ఘన నివాళి - కొవ్వొత్తుల ర్యాలీ

జిల్లా పోలీస్ కార్యాలయంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవం

సూర్యాపేట అక్టోబర్ 30 , వుదయం ప్రతినిధి

పోలీస్ ఫ్లాగ్ డే, అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం అమరవీరుల స్మారక కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ ర్యాలీని ప్రారంభించి, కొవ్వొత్తులు వెలిగించి అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు, ఆర్మీ, కేంద్ర బలగాల జవానులు 24 గంటలు దేశ, రాష్ట్ర రక్షణ కోసం కృషి చేస్తున్నారని, విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన బడే సాహెబ్, లింగయ్య, మహేశ్వర్, కలమలాకర్ ల త్యాగాలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరసింహ చారి, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, సైబర్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, ఆర్ఐ ప్రవీణ్ కుమార్, ఆర్ఎస్ఐలు, పోలీసు సంఘం అధ్యక్షుడు రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో అన్నప్రసాద స్వీకరణకు స్టీల్ ప్లేట్స్ బహుకరణ

అనంతగిరి అక్టోబర్ 30 వుదయం

తెలంగాణా శబరిమల అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో ప్రారంభం అయిన అన్నప్రసాద వితరణ 24,వ రోజు సుమారుగా 800 మంది స్వాములు అన్నప్రసాదం స్వీకరించినారు, దాతలుగా మహారాజపోశకులు శ్రీ బుర్రా పుల్లారెడ్డి - సుధారాణి, వారి కుమారుడు బుర్రా ప్రమోద్ రెడ్డి దంపతులు, పసుమర్తి హరిప్రకాష్ - ప్రత్యూష దంపతుల సహకారంతో నిర్వహించారు . శుక్రవారం వాయిల సింగారం గ్రామ వాస్తవ్యులు చుండూరి రాజ్యలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారుడు చుండూరి నరేంద్ర స్వాముల అన్నప్రసాద స్వీకరణకు స్టీల్ ప్లేట్స్ అందించారు.ఈ కార్యక్రమం లో ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు , పందిరి వీరయ్య ,ఐతనబోయిన వెంకటేశ్వర్లు,అల్లెబోయిన కోటయ్య, బుర్రా సైదులు స్వామి, దాములూరి సతీష్ స్వామి,దండు రమేష్,,కొమెర వెంకన్న , కనకయ్య, జెర్రిపోతుల రాము,ఈదుల సత్యం, ఆశీర్వాదం, సిద్దేపల్లి లక్ష్మయ్య మాలధారణ స్వాములు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు..

చిన్న జీయర్ స్వామి ఆశయంతో - 800 పేద కుటుంబాల్లో వెలుగులు

సూర్యాపేట అక్టోబర్ 30, వుదయం ప్రతినిధి

శ్రీ చిన్న జీయర్ స్వామి వారి పుట్టినరోజు సందర్భంగా సూర్యాపేట వికాస తరంగిణి శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏటా దీపావళికి పేదలకు నూతన వస్త్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 800 మంది వృద్ధులు, పేదలకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న పటేల్ రమేష్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాదిలు వికాస తరంగిణి కార్యకర్తల సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో డా. రామ్మూర్తి గాయత్రి, మొరిశెట్టి శ్రీనివాస్, నల్లన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, మురళీధరాచార్యులు, వికాస తరంగిణి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉపాధి పనుల నిర్వహణలో మేట్లకు ప్రత్యేక శిక్షణ

వి.బి.-జి. రామ్ జి పథకం అమలుపై అవగాహన

చర్ల, అక్టోబర్ 30: (వుదయం ప్రతినిధి)

చర్ల మండలంలో వి.బి.-జి. రామ్ జి పథకంలో భాగంగా మేట్లకు ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధి హామీ పనుల నిర్వహణలో మేట్లు కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో, పనుల అమలు విధానం నుంచి కూలీల హాజరు నమోదు వరకు వివిధ అంశాలపై వారికి సమగ్ర అవగాహన కల్పించారు.

ఈ శిక్షణలో భాగంగా కూలీలకు పనుల కేటాయింపు, రోజువారీ హాజరు నమోదు, పని ప్రదేశంలో కొలతలు తీసుకునే పద్ధతులు, పథకం నిబంధనలు తదితర అంశాలను అధికారులు వివరించారు. అంతేకాకుండా క్షేత్ర స్థాయిలో ఒక క్యూబిక్ మీటరు కొలతను ప్రత్యక్షంగా ప్రదర్శించి, పనుల పరిమాణాన్ని ఖచ్చితంగా ఎలా నిర్ధారించాలో మేట్లకు వివరించారు. పథకం మార్గదర్శకాలకు అనుగుణంగా ఉపాధి పనులను పారదర్శకంగా నిర్వహించాలని, కూలీలకు సరైన సూచనలు అందిస్తూ పనుల నాణ్యత, కొలతలు, హాజరు నమోదులో అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఈదయ్య, ఈసీ/ఏపీఓ ఉర్సు సాంబశివరావు, బీఆర్ఎల్ఎఫ్ సంస్థ ప్రతినిధి కృష్ణ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ రంగంలో మహేందర్ రెడ్డి

వుదయం ప్రతినిధి అక్టోబర్ 30 నిజాంపేట మండలం ప్రకృతి వ్యవసాయ రంగంలో శాస్త్రీయ పద్ధతులను ప్రోత్సహించుతూ రైతులకు అవగాహన కల్పించడంతో విశేష కృషి చేస్తున్న రత్న గారి మహేందర్ రెడ్డి అరుదైన గుర్తింపు లభించింది ఆయన వ్యవసాయ రంగంలో చేసిన సేవలను గుర్తించి వైస్ టీవీ రాములమ్మ మరియు మై విలేజ్ ఆఫ్ కిసాన్ మహారాజ్ అవార్డ్స్ 2026 భాగంగా మెదక్ జిల్లా తరపున అవార్డుకు ఎంపికయ్యారు హైదరాబాదులోని హైటెక్ సిటీలో శిల్పకళా వేదికలో ఈ అవార్డు ప్రధానం చేశారు ప్రకృతి వ్యవసాయ రంగంలో శాస్త్రీయ పరిజ్ఞానాన్ని అనుభవిస్తూ అనుభవిస్తూ ప్రయోగాలను జీవామృతం వర్ని కంపోస్టు సివిఆర్ పద్ధతిలో మట్టి ద్రావణం పుల్లటి మజ్జిగ ద్రావణాలను ప్రకృతి వ్యవసాయంలో భూమిలో సూక్ష్మ పోషకాలను అభివృద్ధి చేయడం గోదారిత వ్యవసాయం చేయడం నాతోటి రైతులకు అవగాహన కల్పిస్తున్నారు నేను చేస్తున్న సేవలను గుర్తించి కిసాన్ మహారాజ్ అవార్డ్స్ గుర్తింపుగా నిలిచింది ఈ అవార్డు ద్వారా రైతులకు మరింత సేవ చేయడానికి ప్రోత్సాహం లభించిందని తెలిపారు

గ్రామాభివృద్ధికి రూ.68.60 లక్షలు

రెడ్డిఘనపూర్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం.. 444 స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ
ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూరు, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి):

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి రహదారులు, మురుగు కాలువలు, విద్యా సంస్థలకు ప్రహరీలు, మహిళా సంఘాలకు భవనాలు వంటి సదుపాయాలు కీలకమని తెలిపారు. బషీరాబాద్ మండలం రెడ్డిఘనపూర్ గ్రామంలో శుక్రవారం రూ.68.60 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేయడంతో పాటు పూర్తయిన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.10 లక్షలతో ఎస్సీ వాడలో సైడ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణానికి, రూ.10 లక్షలతో మహిళా సంఘం భవనానికి, రూ.13.60 లక్షలతో ఎంపీపీఎస్, జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలకు ప్రహరీ గోడల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రూ.9 లక్షలతో రైతులకు ఉపయోగపడే మట్టి రహదారి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. రూ.6 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును, రూ.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం కుర్వ విజయలక్ష్మి రాములు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

444 కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు

గ్రామంలో 444 మంది లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ ఆహార భద్రత పథకాల ప్రయోజనాలు అందుతాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత ఇంటి కల నెరవేరేలా అర్హులైన పేదలకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందని తెలిపారు.

గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. పాఠశాలల్లో ప్రహరీల నిర్మాణం, గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీల ఏర్పాటు ప్రజల దైనందిన జీవనానికి, విద్యార్థుల భద్రతకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, సర్పంచులు, గ్రామ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పాఠశాలలో మద్యం సీసాలను పగలగొడుతున్నవైనం

వుదయం ప్రతినిధి అక్టోబర్ 30 నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో ప్రైమరీ స్కూల్ లో గుర్తుతెలియని వ్యక్తులు మద్యం సీసాలు పగలగొట్టి విద్యార్థులకు ఇబ్బందులు గురి చేస్తున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగన్మోహన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమ స్కూలు గుర్తుతెలియని అపరిచిత వ్యక్తులు మద్యం తాగి సీసాలను పగలగొట్టడం జరుగుతుందని పలుమార్లు పోలీసులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందన్నారు. గుడి లాంటి పాఠశాలను పరిశుభ్రంగా చూసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని స్కూల్ సమయం దాటిన తర్వాత పాఠశాలలో ఎవరైనా కనిపించకుండా గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా గ్రామ ప్రజలు చర్యలు తీసుకోవాలని కోరారు.

కోహీర్ మండలానికి వర్ష సూచనలు.. రైతులకు ఊరట

కోహీర్, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి):
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ మండల పరిసర ప్రాంతాల్లో నవంబర్ 2 వరకు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ సూచనలు వెల్లడిస్తున్నాయి. మరోవైపు ఎండలు, వర్షాభావ పరిస్థితులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు వర్ష సూచనలు కొంత ఆశాజనకంగా మారాయి. వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఎల్‌నినో ప్రభావంపై ఆందోళన.. వర్షంతో రైతుల్లో ఆశలు! ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులపై ఆందోళన చెందుతున్న రైతులకు వర్ష సూచనలు కొంత ఊరటనిస్తున్నాయి. చాలా రోజులుగా వర్షాలు లేక పంటల పరిస్థితిపై ఆందోళన చెందుతున్న రైతులకు వర్షం కురిస్తే కొంత మేలు జరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. వర్షాలు కురవడంతో భూముల్లో తేమ పెరిగి వ్యవసాయ పనులకు అనుకూలత ఏర్పడుతుందని ఆశిస్తున్నారు. అయితే, వర్షాల వల్ల కలిగే ప్రయోజనం పంటల దశ, వర్షపాతం తీవ్రతపై ఆధారపడి ఉంటుంది.
మరోవైపు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. కోతకు సిద్ధంగా ఉన్న పంటలను వర్షానికి తడవకుండా సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. ధాన్యం, ఇతర పంట ఉత్పత్తులను తేమ తగలకుండా భద్రపరచుకోవాలి. ఎరువులు, విత్తనాలను సైతం సురక్షిత ప్రాంతాల్లో ఉంచుకోవాలి. వర్షాల కోసం ఎదురుచూస్తున్న కోహీర్ మండల రైతులకు రానున్న రోజుల్లో కురిసే వర్షాలు కొంత ఉపశమనం కలిగించే అవకాశముంది. అయితే భారీ వర్షాలు, ఈదురుగాలుల వల్ల పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం కూడా ఉన్నందున రైతులు వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించాలి. వాతావరణ శాఖ హెచ్చరికలను పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదుకు బీఆర్ఎస్ పార్టీ ఉచిత ఆన్‌లైన్ కేంద్రం ప్రారంభం

యువత, పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోవాలి
ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉచిత సేవలు ప్రారంభం

చిన్నంబావి మండలం 30 వుదయం రిపోర్టర్
మహబూబ్‌నగర్--హైదరాబాద్--రంగారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలనే లక్ష్యంతో చిన్నంబావి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ప్రక్కన ఉచిత ఆన్‌లైన్ ఓటరు నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, వివిధ గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రారంభించారు. పట్టభద్రుల ఓటు నమోదు కోసం ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఉచిత సేవలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. అర్హులైన పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఓటరు నమోదును పూర్తి చేసుకోవాలని సూచించారు. గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉచిత సేవలు చిన్నంబావి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పట్టభద్రులు ఓటు నమోదు కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా మండల కేంద్రంలోనే తహసిల్దార్ కార్యాలయం పక్కన ఆన్‌లైన్ సేవలు అందించేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ చిన్నంబావి మండల మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి, చెల్లెపాడు సర్పంచ్ నరసింహ, అయ్యవారిపల్లి సర్పంచ్ పద్మావతి శివశేఖర్, కాలూరు సర్పంచ్ పెబ్బేటి లీలావతి మహేశ్వర్ రెడ్డి, చిన్నంబావి సర్పంచ్ పసుపుల దివ్యశ్రీ రంజిత్ కుమార్, చిన్నమారూరు సర్పంచ్ మద్దూరి శంకర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వద్దేమాన్ రామకృష్ణ, స్వామి యాదవ్, రామచందర్ జేసీబీ, దేగ శేఖర్ యాదవ్, ఉలుపాల మహేశ్వర్ రెడ్డి, ఉపసర్పంచ్ బిచ్చన్న, కోఆప్షన్ సభ్యుడు కాజా, మాజీ ఉపసర్పంచ్ ఆనంద్ యాదవ్, వై. స్వామి, కాకునూరు వంశీ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ప్రభుత్వం.. ధాన్యానికి భరోసా!

దళారుల మాయలో పడి మోసపోవద్దు..
ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి
ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

బెజ్జంకి,అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి)
రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం బెజ్జంకి మండలంలోని దేవక్కపల్లిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో, దాచారంలో ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ.2,461, సాధారణ రకం ధాన్యానికి రూ.2,441 మద్దతు ధర ప్రకటించినట్లు తెలిపారు. సన్న రకం ధాన్యానికి అదనంగా క్వింటాలుకు రూ.500 బోనస్ అందజేస్తున్నట్లు వివరించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. రైతుల సౌకర్యార్థం తాగునీరు, టెంట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఒగ్గు దామోదర్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాతంగి శిరీష అనిల్, వైస్ చైర్మన్ పర్శ సంతోష్, దాచారం సర్పంచ్ బైర మానస సంతోష్, దేవక్కపల్లి సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్, మాజీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఒంటెల సంపత్ రెడ్డి, పులి కృష్ణ, చిలువేరి శ్రీనివాస్ రెడ్డి, గండికోట సురేష్, కుంట హరికృష్ణ, కుక్కల రాములు, మాతంగి భాస్కర్, మెండే నవీన్, జెల్ల ప్రభాకర్, గుర్రం రాజిరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులే మన భవిష్యత్తు

సీనియర్ సివిల్ జడ్జి వింధ్యనాయక్

నారాయణపేట టౌన్ అక్టోబర్30(వుదయం ప్రతినిధి) బాలల హక్కులే మన భవిష్యత్తు , నా బాల్యం – నా హక్కు అని నారాయణపేట సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్, జూనియర్ సివిల్ జడ్జి వడ్లూరి సుస్మిత అన్నారు. నారాయణపేట పట్టణంతో పాటు కోస్గిలో సురక్షిత్ బచ్‌పన్ అభియాన్ లో భాగంగా 5వ రోజు ఘనంగా ప్రారంభించారు .జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో లీగల్ సర్వీసెస్ సంస్థ (డి. ఎల్. ఎస్. ఏ) ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమలు చేశారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, నారాయణపేటలో అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి లీగల్ సర్వీసెస్ సంస్థ (డి ఎల్ ఎస్ ఏ) సెక్రటరీ నారాయణపేట వింధ్య నాయక్ ,ముష్రిఫా కోస్గి లో వడ్లూరి సుస్మిత హాజరయ్యారు. ఈ సందర్భంగా వింధ్య నాయక్ జడ్జి మాట్లాడుతూ నేడు దేశవ్యాప్తంగా సాగుతున్న ఒక గొప్ప సామాజిక ఉద్యమం నా బాల్ వివాహ్, నా బాల్ శోషణ్ (బాల్య వివాహాలు వద్దు – బాలల శోషణ వద్దు) గురించి వివరించారు.బాల్య వివాహం ఒక నేరం, బాలల శోషణం మహా నేరం అన్నారు. ప్రతి బిడ్డకు చదువుకునే హక్కు ఉంది, ఆడుకునే హక్కు ఉంది, పెళ్లి చేసుకునే వయసు కాదు అని జడ్జి అన్నారు. బాలల హక్కులను కాపాడటం మనందరి బాధ్యత అని పోక్సో చట్టం 2012 గురించి, మంచి స్పర్శ–చెడు స్పర్శ గురించి, ఏదైనా ఇబ్బంది అనిపిస్తే భయపడకుండా 1098 – చైల్డ్ లైన్, 100 – పోలీస్, టోల్ ఫ్రీ కి కాల్ చేయాలి సూచించారు.విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, తమ హక్కులపై ప్రతిజ్ఞ చేశారు. బాల్య వివాహ నిరోధక చట్టం అమ్మాయికి 18, అబ్బాయికి 21 ఏళ్ల లోపు పెళ్లి చేయడం నేరమన్నారు. పెళ్లి చేసిన వారికి 2 సంవత్సరాల జైలు, లక్ష రూపాయల జరిమానా పిల్లలపై ఏ విధమైన శోషణ జరిగినా కఠిన శిక్షలు విధిస్తారన్నారు.కోస్గిలో అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వడ్లూరి సుస్మిత జడ్జి మాట్లాడుతూ బాల్యం అనేది ప్రతి ఒక్కరి జీవితంలో అత్యంత మధురమైన, అమూల్యమైన ఘట్టమన్నారు. నిష్కల మైన నవ్వులు, ఆటపాటలు, అమాయకత్వంతో నిండిన కాలమే బాల్యం అని గుర్తు చేశారు.ఈ అందమైన బాల్యం ప్రతి బిడ్డకు సంతోషంగా సాగాలంటే వారికి కొన్ని ప్రాథమిక హక్కులు అవసరం అన్నారు.జిల్లా సంక్షేమ అధికారి రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ బాల్యవివాహాలు వద్దు – బాలల శోషణ వద్దు అనే నినాదంతో నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు.వారి చిన్నతనాన్ని, నవ్వులను చిదిమేసే హక్కు ఎవరికీ లేదన్నారు.లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ డి ఎల్ ఎస్ ఏ పాత్ర, ఉచిత న్యాయవాది, మధ్యవర్తిత్వం, లోక్ అదాలత్, బాధితులకు పరిహారం, బాలల రక్షణ వంటి సేవల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషనల్ డిపార్ట్మెంట్ సంగీత, చైల్డ్ డిపార్ట్మెంట్ నర్సిములు, భరోసా,సఖి సెంటర్ ప్రమీల, నాగ లక్ష్మి, కవిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, డి ఎల్ ఎస్ ఏ ప్యానల్ న్యాయవాదులు, పార లీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల సాకారం కావాలి

– ఉపాధి పనులు, భూ సర్వేలో పారదర్శకత పాటించాలి: కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి) : నిరుపేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసేందుకు అధికారులు కృషి చేయాలని, ఉపాధి హామీ పనులు, భూ రీ సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆదేశించారు. మండల పరిధిలోని చెన్నపురావుపల్లి, సాతాపూర్ గ్రామాల్లో శుక్రవారం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు.
చెన్నపురావుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారురాలు పెబ్బేటి నిర్మలమ్మ నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొని రిబ్బన్ కట్ చేసి ఆమె కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల ప్రయోజనం అందేలా చూడాలని, నిర్మాణాల్లో నాణ్యత పాటించాలని సూచించారు.
అదే గ్రామంలో వీబీజీ రామ్ జీ పథకం కింద జరుగుతున్న ఫీడర్ ఛానల్, కాల్వల పూడికతీత పనులను పరిశీలించి ఉపాధి కూలీలతో ముఖాముఖి మాట్లాడారు. వేతనాల చెల్లింపుపై ఆరా తీసి, ఎలాంటి జాప్యం లేకుండా వేతనాలు అందేలా చూడాలని, పని ప్రదేశాల్లో నీడ, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం సాతాపూర్ గ్రామ పరిధిలోని పోచాపూర్ శివారులో జరుగుతున్న భూ రీ సర్వే పనులను పరిశీలించారు. గ్రామంలో 544 ఎకరాలకు గాను 120 ఎకరాలకు సర్వే పూర్తయినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన భూములకు వేగవంతంగా, పారదర్శకంగా సర్వే పూర్తి చేసి భూ వివాదాలకు తావులేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో బన్సీలాల్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఏడీ సర్వేయర్ గిరిధర్, సర్పంచ్ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఖాతాల్లోకి రూ.94.84 లక్షల పీఎం కిసాన్ నిధులు

మండలంలోని అర్హులైన రైతులకు ఆర్థిక సహాయం విడుదల

దౌల్తాబాద్ అక్టోబర్ (వుదయం): మండలంలోని అర్హులైన రైతులకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద మొత్తం రూ.94,84,000 నిధులు విడుదలైనట్లు మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్ తెలిపారు. రైతులకు పెట్టుబడి సాయంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం వ్యవసాయ అవసరాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దౌల్తాబాద్, దొమ్మాట రైతు వేదికల్లో నిర్వహించిన పీఎం కిసాన్ నిధుల విడుదల కార్యక్రమాన్ని రైతులతో కలిసి ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. అనంతరం దొమ్మాట రైతు వేదికలో 'ఖేత్ బచావో అభియాన్ (సాగుభూమి సంరక్షణ)' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు భూసార పరిరక్షణ, సహజ వ్యవసాయం, పచ్చిరొట్ట ఎరువుల వినియోగం, జీవ ఎరువుల వాడకం, మట్టి పరీక్షలు, సమగ్ర పోషక యాజమాన్యంపై అవగాహన కల్పించారు. సాగు భూముల్లో భూసారాన్ని కాపాడుకుంటూ, అవసరమైన మేరకే రసాయన ఎరువులను వినియోగించాలని సూచించారు. ఫర్టిలైజర్ యాప్ వినియోగం, ఎరువులకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునే విధానాన్ని వివరించారు. రైతులు ఆధునిక, ప్రకృతి అనుకూల వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తూ సాగు ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ విస్తరణ అధికారులు గౌతమి, భార్గవి, అభిలాష్, నరేష్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్, పలువురు రైతులు పాల్గొన్నారు.

అధికారుల తీరుపై ఎమ్మెల్యే అసహనం..

తెలకపల్లిలో మండల సర్వసభ్య సమావేశం.

తెలకపల్లి అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి) అధికారుల తీరుపై నాగర్కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి ఆసహనం వ్యక్తం చేశారు. తెలకపల్లిలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి హాజరయ్యారు. సాగునీటి పారుదల శాఖ సంబంధించిన సమీక్ష ప్రారంభం కాగా జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు బండ పర్వతాలు, సర్పంచులు కొమ్ము శేఖర్, యాదవరెడ్డి, గోవర్ధన్ రావు తదితరులు నీటి వినియోగ0 సక్రమంగా జరగడం లేదని చెరువు, కుంటల పై కంప చెట్లు విపరీతంగా పెరిగాయని సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. దీంతో ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి స్పందిస్తూ రైతులకు ఇబ్బంది కలగ కుండా అధికారులు చొరవ చూపాలన్నారు. చెరువు కుంటల స్థితిగతులను తెలుసుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని సాగునీటి పారుదల శాఖ ఏ ఈ శ్రీనివాసులను మందలించారు. ఈ జీ ఎస్ తో అనుసంధానం చేసుకొని కాలువల్లో పేర్కొన్న కంప చెట్లను, జమ్ము ను తొలగించి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం గృహ నిర్మాణం పై సమీక్ష ప్రారంభం కాగా గుడిసెలు లేని గ్రామాలు లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. అర్హులైనటువంటి ప్రతి ఒక్కరికి ఇండ్లు వచ్చే విధంగా కృషి చేస్తానని,మండలానికి మరిన్ని ఇండ్లు ఇవ్వడానికి ప్రయత్నిస్తానని తెలిపారు. అనంతరం విద్యుత్ శాఖ పై సమీక్ష ప్రారంభం కాగా పెద్దపల్లికి త్వరలోనే కొత్త సబ్ స్టేషన్ సంబంధించినటువంటి ఆదేశాలు వస్తాయని, పర్వతాపురం వద్ద మరో సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణరావు,సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి ఆయా శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సాగుభూమిని కాపాడుకుంటేనే భవిష్యత్తు తరాలకు భరోసా

దౌల్తాబాద్, దొమ్మాట రైతు వేదికల్లో పీఎం కిసాన్ నిధుల విడుదల ప్రత్యక్ష ప్రసారం

దొమ్మాటలో ఖేత్ బచావో అభియాన్.. భూసార పరిరక్షణ, సహజ వ్యవసాయంపై రైతులకు అవగాహన

దౌల్తాబాద్ అక్టోబర్ 30(వుదయం):రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధుల విడుదల కార్యక్రమాన్ని దౌల్తాబాద్, దొమ్మాట రైతు వేదికల్లో రైతులతో కలిసి ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా రైతులకు అందుతున్న ఆర్థిక సహాయం, దాని ప్రాధాన్యతను రైతులు తెలుసుకున్నారు. పంటల సాగుకు అవసరమైన పెట్టుబడి ఖర్చులకు ఈ ఆర్థిక సాయం ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు.

సాగుభూమి సంరక్షణపై ప్రత్యేక అవగాహన

అనంతరం దొమ్మాట రైతు వేదికలో 'ఖేత్ బచావో అభియాన్ (సాగుభూమి సంరక్షణ)' కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయానికి భూమి ప్రధాన ఆధారమని, భూసారాన్ని కాపాడుకుంటూ సాగు చేయడం ద్వారానే దీర్ఘకాలికంగా మంచి దిగుబడులు సాధించవచ్చని ఈ సందర్భంగా రైతులకు అవగాహన కల్పించారు.

వ్యవసాయ భూముల్లో సేంద్రియ కర్బనం పెంపొందించడం, నేలలోని పోషక విలువలను కాపాడుకోవడం, భూమి ఆరోగ్యాన్ని మెరుగుపరచడం వంటి అంశాలపై వివరించారు. పచ్చిరొట్ట ఎరువుల సాగు ద్వారా నేలలో సేంద్రియ పదార్థం పెరుగుతుందని, జీవ ఎరువుల వినియోగంతో పంటలకు అవసరమైన పోషకాలు అందుతాయని తెలిపారు. మట్టి పరీక్షలతో సమతుల్య ఎరువుల వినియోగం

రైతులు తప్పనిసరిగా సాగు భూముల్లో మట్టి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. భూసార పరీక్షల ఆధారంగా పంటలకు అవసరమైన పోషకాలను గుర్తించి, సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులను పాటించాలని వివరించారు. అవసరానికి మించి రసాయన ఎరువులు వినియోగించడం వల్ల భూమి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని, శాస్త్రీయ సిఫార్సుల మేరకు ఎరువులను వినియోగించాలని తెలిపారు. అలాగే సహజ వ్యవసాయ పద్ధతులు, పచ్చిరొట్ట ఎరువులు, జీవ ఎరువుల తయారీ, వినియోగం, భూసార పరిరక్షణ పద్ధతులపై అవగాహన కల్పించారు. రైతులకు అందుబాటులో ఉన్న ఫర్టిలైజర్ యాప్ వినియోగం, దాని ద్వారా ఎరువులకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునే విధానాన్ని వివరించారు. భవిష్యత్తు తరాలకు సారవంతమైన నేల అందించాలిసాగుభూమిని కేవలం ప్రస్తుత పంట దిగుబడుల కోసమే కాకుండా భవిష్యత్తు తరాలకు కూడా సారవంతంగా అందించాల్సిన బాధ్యత ప్రతి రైతుపై ఉందని కార్యక్రమంలో వివరించారు. ప్రకృతి వనరులను సంరక్షిస్తూ, తక్కువ పెట్టుబడితో నాణ్యమైన దిగుబడులు సాధించే దిశగా రైతులు ఆధునిక, సహజ వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ విస్తరణ అధికారులు గౌతమి, భార్గవి, అభిలాష్, నరేష్‌రెడ్డితో పాటు దౌల్తాబాద్, దొమ్మాట ప్రాంతాలకు చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.

కేసీఆర్ నగర్ ఫేజ్-2లో షాపుల తొలగింపునకు వ్యతిరేకంగా లబ్ధిదారుల ధర్నా

వుదయం, తెల్లాపూర్ ప్రతినిధి (అక్టోబర్ 30)

తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కేసీఆర్ నగర్ ఫేజ్-2లో స్థానికంగా ఏర్పాటు చేసుకున్న షాపులను తొలగించవద్దని కోరుతూ శుక్రవారం మెయిన్ గేట్ వద్ద లబ్ధిదారులు ధర్నా నిర్వహించారు. తమకు స్థానికంగా ఉపాధి అవకాశాలు లేకపోవడంతో చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నామని, తమ జీవనోపాధిని దెబ్బతీసి మధ్యతరగతి కుటుంబాలకు అన్యాయం చేయవద్దని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం షట్టర్లను వేలం వేసిన నేపథ్యంలో, స్థానికంగా స్థలం కలిగి ఉన్న అర్హులైన లబ్ధిదారులకే షాపులను కేటాయించాలని డిమాండ్ చేశారు. తమ కుటుంబాల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని షాపుల తొలగింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నాకు బీఆర్ఎస్ నాయకుడు బానోత్ కోటేష్ నాయక్ మద్దతు తెలిపి లబ్ధిదారులకు సంఘీభావం ప్రకటించారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుడు గాజుల హరిశంకర్ పదవీ విరమణ

వుదయం, తెల్లాపూర్ ప్రతినిధి (అక్టోబర్ 30)

తెల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా సేవలందించిన గాజుల హరిశంకర్ శుక్రవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి తెల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లేపల్లి లలిత సోమిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆయనను ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్తుకు ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రాగం దేవేందర్ యాదవ్, కంజర్ల శ్రీశైలం, దయాకర్ రెడ్డి, ఇంద్రారెడ్డి, శ్రీపాల్ రెడ్డి, వడ్డె నర్సింహా, శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాలికల భద్రతే మనందరి బాధ్యత అల్లాదుర్గ్ న్యాయమూర్తి సుచరిత..

పాఠశాలలో పోక్సో చట్టంపై న్యాయ అవగాహన సదస్సు.

టేక్మాల్, అక్టోబర్ 30: (వుదయం ప్రతినిధి.)

బాలబాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి, లైంగిక నేరాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన శిక్షలు తప్పవని అల్లాదుర్గ్ జూనియర్ సివిల్ జడ్జ్, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్‌పర్సన్ ఏ. సుచరిత అన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు, మెదక్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అల్లాదుర్గ్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ సౌజన్యంతో సురక్షిత్ బచ్పన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం టేక్మాల్ మండలంలోని బోడ్మట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోక్సో చట్టంపై ప్రత్యేక న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన న్యాయమూర్తి ఏ. సుచరిత విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ.. ప్రతి బాలుడు బాలిక ఎలాంటి భయం లేకుండా సురక్షిత వాతావరణంలో జీవిస్తూ, నాణ్యమైన విద్యను అభ్యసించే ప్రాథమిక హక్కు కలిగి ఉన్నారని స్పష్టం చేశారు. నేటి యువత సెల్ ఫోన్లు, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్బుక్, వంటి సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంటూ, సమయాన్ని వృథా చేసుకోకుండా పట్టుదలతో చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె పిలుపునిచ్చారు.

గుడ్ టచ్ – బ్యాడ్ టచ్‌పై అవగాహన..

ఈ సదస్సులో భాగంగా విద్యార్థినులకు 'గుడ్ టచ్', 'బ్యాడ్ టచ్', ఆన్‌లైన్ భద్రత వ్యక్తిగత రక్షణ అంశాలపై అవగాహన కల్పించారు. ఒకవేళ ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే ఎలాంటి భయానికి లోనవకుండా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఆపదలో ఉన్న బాలలకు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ తరఫున ఎల్లప్పుడూ ఉచిత న్యాయ సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

బాలల భద్రత కేవలం తల్లిదండ్రుల బాధ్యత మాత్రమే కాదని, ఉపాధ్యాయులు, విద్యాసంస్థలు, వివిధ ప్రభుత్వ శాఖలతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోడ్మట్ పల్లి గ్రామ సర్పంచ్ అవినాష్ కుమార్, ఏఎస్ఐ శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లత, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, లీగల్ సర్వీసెస్ సిబ్బంది టి. ఆంజనేయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక నియోజకవర్గంలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి.. సీపీఎం డిమాండ్

దుబ్బాక ప్రతినిధి, అక్టోబర్ 30, వుదయం: దుబ్బాక నియోజకవర్గంలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని, దుబ్బాక మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం దుబ్బాక తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి జి. భాస్కర్ మాట్లాడుతూ.. దుబ్బాక నియోజకవర్గం ఇప్పటికే వెనుకబడిన ప్రాంతంగా ఉందని, భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో పంటల దిగుబడి తగ్గి రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 365 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిన నేపథ్యంలో దుబ్బాక నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోనూ కరువు పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. బోరుబావులు ఎండిపోవడంతో భూగర్భ జలాలు పడిపోతున్నాయని, ప్రజలకు తాగునీరు అందించడంలోనూ ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. వెంటనే అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి రైతులు, ప్రజలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా దుబ్బాక మండలంతో పాటు మున్సిపల్ పరిధిలో ఐకేపీ, పీఏసీఎస్ సొసైటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాల్సిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలని కోరారు. ధాన్యాన్ని పూర్తిగా ఆరబెట్టి తీసుకురావాలని అధికారులు రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. అకాల వర్షాలు కురిస్తే చేతికొచ్చిన పంట నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలకు రైస్ మిల్లులను కేటాయించి ధాన్యం సేకరణ ప్రారంభించాలని, రైతుల నుంచి కొనుగోలు చేసే ధాన్యం తూకంలో ఎలాంటి కోతలు విధించకుండా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎం.డి. సాదిక్, కంపె ఎల్లయ్య, శ్రీనివాస్, ఎం.డి. సాజిద్, లక్ష్మీనర్సయ్య, కృష్ణహరి, బొప్పారం స్వామి, ఎస్. స్వామి తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన వీరశైవ సమాజం పెద్దలు



సంగారెడ్డి వుదయం

సదాశివపేటకు చెందిన ముద్ద నాగనాథ్ కుమారుడు, మునిపల్లి మండలం పెద్దలోడికి చెందిన సుభాష్ కుమార్తె వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ డీసీఎంఎస్ చైర్మన్, వీరశైవ సమాజం పెద్దలు మల్కాపురం శివకుమార్, వీరశైవ జిల్లా సమాజం అధ్యక్షుడు ఇప్పపల్లి నర్సింలు, అందోల్ మండల అధ్యక్షుడు అశోక్ సింధేరి కేరి సతీష్ తదితరులు వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. నూతన దంపతులు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం పెద్దలు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

చిన్నంబావి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

- చిన్నంబావిలో పలు శాఖల అధికారుల, సర్పంచులు గైర్హాజరు
- గ్రామాలలో ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రశ్నలు
- మండల స్పెషల్ ఆఫీసర్ డిపిఓ రఘునాథ్ రెడ్డి
- మండల ఎంపీడీవో సూర్ణ ఆదర్శ్ గౌడ్

చిన్నంబావి మండలం 30 వుదయం రిపోర్టర్

చిన్నంబావి మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి వేదిక కావాల్సిన సర్వసభ్య సమావేశానికి పలు శాఖల అధికారులు సర్పంచులు, గైర్హాజరయ్యారు. ప్రజా ప్రతినిధులు లేవ నెత్తే సమస్యలకు సమాధానాలు ఇవ్వాల్సిన అధికారులే సమావేశానికి రాకపోవడంతో సమీక్ష లక్ష్యం ప్రశ్నా ర్థకంగా మారింది. పలు గ్రామాల సర్పంచులు గ్రామాల్లో ఉన్న సమస్యలపై పరిష్కారం చేయాలని అధికారులను ఈ సమావేశంలో ప్రశ్నించారు. వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో సూర్ణ ఆదర్శ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఈ పరిస్థితి కనిపించింది. మండల ప్రత్యేక అధికారి మండల స్పెషల్ ఆఫీసర్ రఘునాథ్ రెడ్డి సమావేశానికి హాజరయ్యారు.

పలు శాఖల అధికారులు సర్పంచులు గైర్హాజరు

వ్యవసాయ, పశుసంవర్ధక, వైద్య ఆరోగ్య, విద్య, పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ, విద్యుత్, మిషన్ భగీరథ, నీటిపారుదల, ఐకేపీ, ఉపాధి హామీ, ఆర్ అండ్ బి, గృహ నిర్మాణ శాఖల అధికారులు ఈ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు. ఆర్టీసీ, అటవీ, ఎక్సైజ్, మత్స్య, రెవెన్యూ, పోలీస్, శాఖల అధికారులు హాజరు కాలేదు. వివిధ శాఖల పరిధిలోని సమస్యలు, పెండింగ్ పనులు, ప్రభుత్వ పథకాల అమలుపై సమగ్ర సమాచారం అందించాల్సిన అధికారులు గైర్హాజరు కావడం చర్చనీయాంశం అయింది. ఈ వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వివిధ గ్రామాల సర్పంచులు, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

దౌల్తాబాద్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి సహకరించాలని కోరిన సర్పంచ్, ఉప సర్పంచ్

దౌల్తాబాద్ అక్టోబర్ 30 (వుదయం):దౌల్తాబాద్ మండల కేంద్ర అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ గ్రామ సర్పంచ్ ముచ్చుమర్రి అనురాధ రమేష్, ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణ ఆధ్వర్యంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలోని వివిధ వార్డుల్లో సీసీ రోడ్లు, మురుగు కాలువల (డ్రైనేజీ) నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి పనులకు సహకరించాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు అల్వాల వంశీ, బీఆర్ఎస్ నాయకులు జీర్కపల్లినరేష్, జీర్కపల్లి పవన్‌కళ్యాణ్, అల్వాల రాజు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన పైలెట్ రోహిత్ రెడ్డి

పాండు మేస్త్రి కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



తాండూరు, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి): తాండూరు పట్టణంలోని ఆర్య వైశ్య ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షుడు పాండు మేస్త్రి కుమార్తె వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకకు తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన దంపతుల వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. వివాహ వేడుకలో. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి శ్రీశైలం రెడ్డి, శ్రీనివాస చారి, నరసింహులు సాయిపూర్, మాజీ కౌన్సిలర్ పరిమళ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

ఓటు చోరీకి వ్యతిరేకంగా చలో ఢిల్లీ

– కల్వకుర్తిలో కాంగ్రెస్ జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే

కల్వకుర్తి, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి) : ఓటు చోరీకి వ్యతిరేకంగా ఏఐసీసీ పిలుపు మేరకు నవంబర్ 1న జరగనున్న చలో ఢిల్లీ కార్యక్రమానికి కల్వకుర్తిలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టింది.

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండా ఊపి చలో ఢిల్లీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి, పడకంటి వెంకటేష్, సురేష్, భాస్కర్ తదితర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

23వసారి రక్తదానం చేసిన ఉపాధ్యాయుడు

వుదయం ప్రతినిధి అక్టోబర్ 30

నిజాంపేట మండలం నిజాంపేట మండల కేంద్రానికి చెందిన జి పి స్వామి 23వసారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా రామాయంపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన శిబిరంలో రక్తదానం చేశారు. తలసేమియా బాధితుల కోసం రక్తదానం చేసిన జి పి స్వామిని ఎస్పీ అభినందించారు.

జిల్లా వీరశైవ లింగయాత్ సమాజం ఆధ్వర్యంలో ఆశీర్వాద పత్రం అందజేత



సంగారెడ్డి వుదయం

వీరశైవ సమాజం పెద్దలు, బీఆర్ఎస్ నాయకుడు ముద్ద నాగనాథ్ కుమారుని వివాహాన్ని పురస్కరించుకుని ఆశీర్వాద పత్రాన్ని అందజేశారు. సంగారెడ్డి జిల్లా వీరశైవ సమాజం అధ్యక్షుడు ఇప్పపల్లి నర్సింలు ఆధ్వర్యంలో సమాజం పెద్దలు, వీరశైవ బంధువులు కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం పెద్దలు, బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణలో మీ భాగస్వామ్యాన్ని నమోదు చేసుకోండి

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కర్రే వెంకటేష్ గౌడ్

నారాయణపేట టౌన్ అక్టోబర్30(వుదయం ప్రతినిధి) పట్టభద్రులారా ప్రజాస్వామ్య పరిరక్షణలో మీ భాగస్వామ్యాన్ని నమోదు చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని నారాయణపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కర్రే వెంకటేష్ గౌడ్ కోరారు. హైదరాబాద్--రంగారెడ్డి --మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని నారాయణపేట శాసనసభ్యురాలు చిట్టెం పర్ణిక రెడ్డి , నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుంభం శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకువిజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.
ప్రజాస్వామ్య వ్యవస్థలో పట్టభద్రుల ఓటు కేవలం ఒక హక్కు మాత్రమే కాదు సమాజ భవిష్యత్తు, విద్యావంతుల ఆలోచనలు, ప్రజా సమస్యలపై బాధ్యతాయుతమైన అభిప్రాయాలను ప్రతిబింబించే విలువైన అవకాశం అన్నారు. విద్యావంతులు, మేధావులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, యువ పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకునే దిశగా ముందడుగు వేయాలని వారు కోరారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవడం ద్వారా ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
పట్టభద్రుల ఓటరు నమోదుకు నవంబర్ 5వ తేదీ చివరి గడువు కావున, చివరి తేదీ వరకు వేచి చూడకుండా అర్హులైన ప్రతి పట్టభద్రుడు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.
ముఖ్యంగా యువత, విద్యావంతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహచర పట్టభద్రులకు కూడా ఈ విషయాన్ని తెలియజేసి ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని కర్రే వెంకటేష్ గౌడ్ (వెంకు)కోరారు.

నీటిని పొదుపుగా వాడండి.. వృథా చేయొద్దు

వేసవి రాకముందే తాగునీటి సమస్యలు.

. లాడే బాలు శిరీష ఆందోళన

సంగారెడ్డి, వుదయం:ఎల్నినో ప్రభావంతో రానున్న రోజుల్లో తాగునీటి కొరత ఏర్పడే అవకాశాలు ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీ సంగారెడ్డి 9వ వార్డు ఇంచార్జి లాడే బాలు శిరీష ఆందోళన వ్యక్తం చేశారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో వేసవి ప్రారంభం కాకముందే నీటి సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించాలని, వృథా చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని శుక్రవారం విజ్ఞప్తి చేశారు. తాగునీటి కొరత ఏర్పడకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. భవిష్యత్తులో నీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజలు, అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు.

అక్రమ లావాదేవీలపై అధికారులు విచారణ కమిటీలు వేయడం అభినందనీయం

నారాయణపేట అక్టోబర్30(వుదయం ప్రతినిధి)
చేనేత సొసైటీలలో జరుగుతున్న అక్రమ లావాదేవిలపై అధికారులు విచారణ కమిటీలు వేయడం అభినందనీయమని నారాయణపేట అఖిలపక్ష నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటుచేసిన ఓ సమావేశంలో వారు మాట్లాడుతూ
చేనేత సొసైటీలలో జరుగుతున్న అక్రమ లావాదేవీలపై విచారణ చేపట్టాలని,ప్రభుత్వ సొమ్ము లూటీ చేస్తున్నా సంఘం అధ్యక్ష కార్యదర్శిలపై చట్టపరమైన చర్య తీసుకోవాలని అఖిలపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. అఖిలపక్షం పార్టీల ఆధ్వర్యంలో గత కొంతకాలంగా ఆందోళన చేస్తుండడంతో అధికారులు దిగివచ్చి నారాయణపేట జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించడం అదేవిధంగా రాష్ట్ర జౌళి శాఖ కమీషనర్ విచారణకు ఆదేశించడం అభినందనీయమని అఖిలపక్షం పార్టీ నేతలు తెలిపారు. చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు కెంచి నారాయణ, బి.ఎస్.పి జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షులు దాసరి అశోక్, సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బలరాం, రాజ్యాధికార పార్టీ (తీన్మార్ మల్లన్న) జిల్లా అధ్యక్షులు కృష్ణమడివల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మేధావుల సదస్సు

బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యాంసుందర్
నారాయణపేట టౌన్ అక్టోబర్30(వుదయం ప్రతినిధి)

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నవంబర్ 1వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు నారాయణ పేట జిల్లా కేంద్రంలో శాస నపల్లి రోడ్ లోని లక్ష్మీ బాంకెట్ హాల్ లో మేధా వుల సదస్సు నిర్వహిస్తున్నట్లు జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేధావుల సమావేశాని కి ముఖ్య అతిథిగా పాలమూరు పార్లమెంట్ సభ్యులు డి కే అరుణ పాల్గొంటారని తెలిపారు. ఈ సమాజం లోని డాక్టర్లు,న్యాయవాదులు ,లెక్చరర్లు ,టీచర్లు ,కుల సంఘాల నాయకులు, వ్యాపార వర్తకులు ఇతరే తర మేధావి వర్గాల అందరి కీ ఇదే మా ఆహ్వానం పలుకుతున్నట్లు తెలిపారు. దేశ విచ్ఛిత్తికి ప్రజాస్వామ్య అపహస్యానికి వివిధ రకా ల పేర్లతో విదేశీ నిధులతో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకోబడిన వ్యవస్థలను కూల్చి వేయడానికి సిద్ధ మవుతున్న వేళ మేధావు లు కదలివచ్చి మేధావుల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మేధావుల సమావేశాన్ని జయప్రదం చేయాలనీ కోరారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి) : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. పదర మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. వివిధ గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు, మౌలిక సదుపాయాల కల్పనపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎల్ నినో ప్రభావంతో వాతావరణంలో మార్పులు, వర్షపాతంపై దాని ప్రభావం, వ్యవసాయ రంగానికి ఎదురయ్యే సవాళ్లు, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించి, రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో మండల అధికారులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బదిలీ అయినా బోర్డుపై మారని అధికారుల పేర్లు!

మూడు నెలలుగా అప్‌డేట్ కాని సమాచార బోర్డు.. జోగిపేట ఎక్సైజ్ శాఖ తీరుపై విమర్శలు

జోగిపేట,వుదయం:
ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత కోసం తీసుకొచ్చిన సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) అమలులో జోగిపేట ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అందోల్ నియోజకవర్గంలోని జోగిపేట ఎక్సైజ్ స్టేషన్‌లో అధికారుల వివరాలతో కూడిన సమాచార బోర్డును నెలల తరబడి అప్‌డేట్ చేయకపోవడం ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది. మూడు నెలల క్రితమే బదిలీపై వెళ్లిన అధికారుల పేర్లు ఇప్పటికీ బోర్డుపై దర్శనమిస్తుండగా, ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న కొత్త సీఐ, ఎస్‌ఐల పేర్లను మాత్రం నమోదు చేయకపోవడం గమనార్హం. ఆర్టీఐ చట్టంలోని సెక్షన్ 4(1)(బి) ప్రకారం కార్యాలయానికి సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. అయితే, జోగిపేట ఎక్సైజ్ స్టేషన్‌లో ఈ నిబంధన అమలవుతోందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కార్యాలయానికి వచ్చే ప్రజలు ప్రస్తుతం ఎవరిని సంప్రదించాలో తెలియక అయోమయానికి గురవుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమాచార బోర్డును అప్‌డేట్ చేయడంతో పాటు, ఆర్టీఐ నిబంధనల అమలుపై పర్యవేక్షణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

మరికల్ లో కారు బైక్ ఢీకొని వ్యక్తికి గాయాలు

మరికల్ అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి) మరికల్ మండల కేంద్రంలోని శుక్రవారం కారు బైకు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి వివరాలు ఇలా ఉన్నాయి మరికెల్ కు చెందిన చిన్న ఆంజనేయులు బైకుపై వెళు_ండగా ఎదురుగా వస్తున్న కారు బైకును ఢీకొనడంతో ప్రమాదం జరిగింది ఆయన కాలు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు వెంటనే స్థానికులు అంబులెన్స్ లో ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు పూర్తి వివరాలు తెలవలసి ఉంది

చిన్నంబావి మండలని తక్షణమే కరువు మండలం గా ప్రకటించాలి

మాజీ జెడ్పిటిసి కేసిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి

చిన్నంబావి మండలం 30 వుదయం రిపోర్టర్ చిన్నంబావి మండల పరిధిలోని వేలాది ఎకరాల పంట సాగు నీరు లేక రైతులు వేసిన పంటలు ఎండిపోయినాయి. రెక్కలు ముక్కలుగా చేసుకుని అందిన కాడ అప్పులు తెచ్చి పంట మధ్య దశలో సాగుకు నీళ్లు లేక నిట్ట నిలువునా ఎండిపోయిన సందర్భాన్ని చిన్నంబావి మండల మాజీ జడ్పిటిసి కేసిరెడ్డి వెంకట్రామనమ్మ చిన్నారెడ్డి ప్రభుత్వ అధికారులకు ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటున్న నాయకులకు కనిపించడం లేదా చిన్నంబావి మండలంలో శ్రీశైలం నీటి మునకలో సర్వస్వం కోల్పోయిన గ్రామాలు పరిస్థితి అధ్వానంగా ఉన్నాయని ఈ సందర్భంగా తెలియజేశారు. తమ ఆస్తులు కోల్పోయిన కౌలు రూపంలో సాగు చేస్తూ అప్పులు తెచ్చి పెళ్లాల పుస్తెలు తాకట్టు పెట్టి పంట సాగు చేస్తే వారికి చేతికి వచ్చే టైం లో సాగునీరు లేక ఒక్కొక్క రైతు లక్షలాది రూపాయల నష్టపోయి అప్పుల ఊబిలో ఇరుక్కొని ఎవరికి ఏమి చెప్పాలో ఏమి చేయాలో దిక్కు తెలియక, దిక్కులు పిక్కటిల్లెల రోధిస్తున్నారు. కాలము కరుణించక పక్కనే కృష్ణమ్మ ప్రవహిస్తున్న కనీసము చెక్ డ్యామ్ లు, ఆనకట్టలు నిర్మించలేని పరిస్థితులు ఉన్నంతకాలం విపత్తులు ఎదుర్కొనలేక రైతాంగానికి శాశ్వత పరిష్కారం చూపులేని పాలకులు ఉన్నంతవరకు పీడిత తాడిత రైతాంగము మోసపోతూనే ఉంటారని ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి విమర్శించారు. కనీసము జూరాల చివరి ఆయకట్టున నిట్ట నిలువునా వేలాది ఎకరాలను ఎండిపోయిన కరువు మండలం ప్రకటించకపోవడం ఎంతవరకు సమంజసం అంటూ నిలదీశారు. తక్షణమే సంబంధిత అధికారులు పాలకవర్గం స్పందించి ప్రత్యేక ప్యాకేజీ ఏర్పాటు చేసి దానితోపాటు కరువు మండలం ప్రకటించి యుద్ధ ప్రతిపాదికన చిన్నంబావి మండల రైతాంగాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఉన్నది అని సందర్భంగా మాజీ జడ్పిటిసి కేసిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి అన్నారు. పార్టీలకతీతంగా మానవత్వంతో అఖిలపక్ష పార్టీల సారధ్యంలో చిన్నంబావి మండల రైతాంగాన్ని ఆదుకొనుటకై ప్రభుత్వ మెడలు వంచి మండల ప్రజలకు రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని ఉధృతం చేయాల్సిన అవసరం ఉన్నది అని సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు.

శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

డీఎస్పీ పల్లెశ్రీనివాస్

అచ్చంపేట,అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి) అచ్చంపేట డివిజన్ లో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని డి.ఎస్.పి పల్లె శ్రీనివాస్ సూచించారు. జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ డి పాటిల్ ఆదేశాల మేరకు వార్షిక తనిఖీలో భాగంగా అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాస్ శుక్రవారం అచ్చంపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, ఎల్లప్పుడూ పరిశుభ్రంగాఉంచుకోవాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు ప్రశాంతమైన వాతావరణం కల్పించాలని, వారు ఇచ్చే ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించి, పారదర్శక విచారణ ద్వారా సత్వరమే న్యాయం జరిగేలా చూడాలని స్పష్టం చేశారు. బాధితులకు సకాలంలో సహాయం అందించే విధంగా సూచనలు సలహాలు ఇచ్చారు. స్థానిక రౌడీషీటర్ల వివరాలను అడిగి తెలుసుకొని వారి కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
అచ్చంపేట పోలీస్ స్టేషన్ యొక్క రిసెప్షన్, రైటర్, ఇతర సిబ్బంది పనితీరును సమీక్షించి విధులకు సంబంధించిన పలు సూచనలు చేశారు. స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకుంటూ, ఎలాంటి కేసులు పెండింగ్‌లో ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎస్సై నరేష్ ను ఆదేశించారు. అనంతరం సిబ్బందిని ప్రశంసిస్తూ ఇంకా మెరుగుపడేలా పనిచేయాలని సూచించారని అచ్చంపేట ఎస్సై నరేష్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో అచ్చంపేట సీఐ నాగరాజు, ఎస్సై నరేష్ తో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రవీంద్రభారతిలో 'స్ట్రిక్ట్ ఆఫీసర్' లఘు నాటిక ప్రదర్శన

నాగర్ కర్నూల్ రూరల్, అక్టోబర్ 30, (వుదయం ప్రతినిధి):
రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, సచివాలయ అసోసియేషన్, ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి నాటక పోటీల్లో నాగర్‌కర్నూల్ జిల్లా బృందం ఆకట్టుకుంది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న గోరటి చెన్నకేశవులు ఇతర శాఖల ఉద్యోగులతో కలిసి 'స్ట్రిక్ట్ ఆఫీసర్' లఘు నాటికను ప్రదర్శించారు. కళాకారులు తమ నటనతో ప్రేక్షకులను అలరించి నాటికను కన్నుల పండువగా ప్రదర్శించారు. అనంతరం నిర్వాహకులు కళాబృంద సభ్యులకు ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవులు, వివిధ శాఖలకు చెందిన కళాబృంద సభ్యులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లు, సహాయకుల మెరిట్ జాబితాపై అభ్యంతరాల స్వీకరణ

మహబూబ్‌నగర్ : మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు, అంగన్‌వాడీ సహాయకుల పోస్టుల భర్తీకి సంబంధించి విడుదల చేసిన నోటిఫికేషన్ మేరకు జిల్లాలో మొత్తం 177 ఖాళీల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మార్గదర్శకాల ప్రకారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటైన జిల్లా స్థాయి కమిటీ అభ్యర్థుల మెరిట్ జాబితాను విడుదల చేసింది.
ఈ మెరిట్ జాబితాపై అభ్యర్థులకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే అక్టోబర్ 31 నుంచి నవంబర్ 3, 2026 వరకు సంబంధిత కార్యాలయాల్లో సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. మెరిట్ జాబితాను సంబంధిత సీడీపీఓ (ఐసీడీఎస్) కార్యాలయాల్లో నోటీసు బోర్డులపై అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు జాబితాను పరిశీలించి, నిర్ణీత గడువులోగా తమ అభ్యంతరాలను సంబంధిత సి.డి.పి.ఓ కార్యాలయాల్లో సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

ఉచిత కంటి శిబిరంలో 55 మందికి పరీక్షలు, 20 మందికి ఆపరేషన్లు - డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి

నాగర్ కర్నూల్, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి) : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనం 102వ గదిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత కంటి చికిత్స శిబిరం విజయవంతంగా ముగిసిందని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి తెలిపారు.
ఈ శిబిరానికి జిల్లాలోని వివిధ మండలాల నుంచి 55 మంది హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారని, వారిలో క్యాటరాక్ట్ సమస్య ఉన్న 20 మందిని గుర్తించామని ఆయన తెలిపారు. గుర్తించిన వారిని ప్రత్యేక అంబులెన్స్ ద్వారా లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రికి ఆపరేషన్ల నిమిత్తం తరలించామన్నారు.
శిబిరంలో వైద్యులు రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు, సూచనలు అందించారు. ప్రతి ఒక్కరూ జీవితాంతం కంటి చూపును కాపాడుకోవాలంటే రోజువారీ ఆహారంలో విటమిన్-ఏ అధికంగా ఉండే క్యారెట్, ఆకుకూరలు, చేపలు, గుడ్లు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆప్తాల్మిక్ అధికారులు కొట్ర బాలాజీ, పోతుల సుకుమార్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ ఓరుగంటి శ్రీనివాస్, బాదం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ సాయిలుకు ఘన నివాళి

అచ్చంపేట,అక్టోబర్30: (వుదయం ప్రతినిధి)
పచ్చని నల్లమల కొండ అడవుల్లో పుట్టి, పేద ప్రజల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన విద్యార్థి విప్లవ ఉద్యమకారుడు కామ్రేడ్ సాయిల్ అని యురేనియం వ్యతిరేక పోరాట సమితి నాయకులు నాసరయ్య సిపిఐ నియోజకవర్గ ఇన్చార్జి పేరు గోపాల్ అన్నారు. శుక్రవారం 42వ వర్ధంతి సభను అచ్చంపేటలో ఘనంగా నిర్వహించారు. సాయిల్ అభిమాన సంఘం, సీపీఐ పార్టీ అచ్చంపేట ఇన్‌చార్జి గోపాల్, యురేనియం వ్యతిరేక పోరాట సమితి నాసరయ్య , వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. 1962 ఫిబ్రవరి 1న మల్లమ్మ, రాములయ్య ఎరుకల దంపతులకు జన్మించిన సాయిలు చిన్ననాటి జీవితం పేదరికం, కష్టాల మధ్య సాగింది. తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తూ, బుట్టలు అల్లుకుంటూ జీవనం కొనసాగించేవారు. తల్లి మల్లమ్మ పట్టుదలతో తన కుమారుడికి విద్య అందించాలనే లక్ష్యంతో అమ్రాబాద్ మండలంలోని డీనోటిఫైడ్ ట్రైబ్స్ (ఐచీ) హాస్టల్‌లో చేర్పించి ప్రాథమిక విద్యను అందించారు. అనంతరం మహబూబ్‌నగర్‌లో ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యను అభ్యసించారు. విద్యార్థి దశలోనే గ్రామీణ ప్రాంతాల్లో కొనసాగుతున్న దోపిడీ వ్యవస్థ, సామాజిక అసమానతలు, పేద ప్రజల వెనుకబాటుతనాన్ని గుర్తించిన సాయిల్ సమాజ మార్పు కోసం ఉద్యమబాట పట్టారు. ఆల్ ఇండియా డెమొక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ (ఏ×ఐఈఏ)లో పనిచేస్తూ ప్రతి గ్రామానికి విద్య, వైద్యం అందాలనే ఆశయంతో ప్రజల్లో చైతన్యం కల్పించారు. జననాట్యమండలి సహకారంతో పల్లెపల్లెకు వెళ్లి తన పాటలతో ప్రజలను ఆకట్టుకుంటూ, సమాజంలో జరుగుతున్న దోపిడీ, అన్యాయాలపై ప్రజలకు అవగాహన కల్పించేవారు. ఆయన ప్రజా చైతన్య కార్యక్రమాలను భూస్వామ్య, పెట్టుబడిదారీ శక్తులు సహించలేకపోయాయని ఉద్యమ సహచరులు గుర్తుచేస్తున్నారు. ఈ క్రమంలో 1984 అక్టోబర్ 30న మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్ సమీపంలోని మెట్టుగడ్డ వద్ద కిరాయి గుండాల చేత నాటుకోడవళ్లతో నరికి, కత్తులతో పొడిచి సాయిల్ లు ను హత్య చేశారని ఆయన అభిమానులు పేర్కొన్నారు. అప్పట్లో ఈ ప్రాంతంలో నక్సలైట్ ఉద్యమం విస్తరించకముందే ప్రజా సమస్యలపై ఆయన సాగించిన పోరాటం నల్లమల ప్రాంత ప్రజల్లో చెరగని ముద్ర వేసిందని తెలిపారు. సాయిల్ భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన ఆశయాలు, పోరాట స్ఫూర్తి నల్లమల ప్రాంతంలోని ప్రతి పల్లెలో నేటికీ గుర్తుండిపోయాయని వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కామ్రేడ్ సాయిలుకు ఘనంగా నివాళులర్పిస్తూ:జోహార్ కామ్రేడ్ సాయిల్ అన్న..వృథా కాదు నీ మరణం..రేపటి సూర్యుని కిరణం..అంటూ నినదించారు. వివిధ ప్రజాసంఘాల నాయకులు, సాయిల్ అభిమానులు, ఉద్యమకారులు కార్యక్రమంలో సభ నిర్వాహకులు చిలుముల నిరంజన్, సర్పంచ్ కోటయ్య, కళాకారులు రామకోటి,మాల మమహానాడు దివాకర్, గోవర్ధన్ మాధవానిపల్లి గారు మురళి,అంబేద్కర్ సంఘం సామ అనిల్ , ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు రమేష్, శివప్రసాద్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత

రెడ్డిఘనపూర్, మంతట్టిలో రూ.1.08 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

990 స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

బషీరాబాద్ : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం బషీరాబాద్ మండలంలోని రెడ్డిఘనపూర్, మంతట్టి గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే మొత్తం రూ.1.08 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు పూర్తయిన నిర్మాణాలను ప్రారంభించారు. రెడ్డిఘనపూర్ గ్రామంలో రూ.68.60 లక్షలతో చేపట్టిన పనుల్లో భాగంగా ఎస్సీ వాడలో రూ.10 లక్షలతో సైడ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణానికి, రూ.10 లక్షలతో మహిళా సంఘం భవన నిర్మాణానికి, రూ.13.60 లక్షలతో ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీ గోడ నిర్మాణానికి, రూ.9 లక్షలతో రైతులకు మట్టి రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే రూ.6 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును, రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించారు. కుర్వ విజయలక్ష్మి రాములు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని సైతం ఎమ్మెల్యే ప్రారంభించారు. తర్వాత నవల్గా గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం గ్రామానికి చెందిన 444 మంది లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం మంతట్టి గ్రామంలో రూ.40 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఎస్సీ వాడలో రూ.10 లక్షలతో సైడ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణానికి, రూ.10 లక్షలతో మహిళా సంఘం భవన నిర్మాణానికి, మరో రూ.10 లక్షలతో నైపుణ్య అభివృద్ధి కేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా 546 మంది లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. మంతట్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే పదో తరగతి విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించారు. విద్యార్థుల చదువు, పరీక్షల సన్నద్ధత గురించి తెలుసుకుని బాగా చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో మండల అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి. పీఏసీఎస్ చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్, ఆావీజ వైస్ చైర్మన్ శంకరప్ప, బషీరాబాద్ సర్పంచ్ల సంఘం అధ్యక్షులు వెంకటేష్ మహారాజ్, ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు అజయ్ ప్రసాద్, మాధవ రెడ్డి, వెంకట్రాం రెడ్డి. మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి. మైల మండల అధ్యక్షురాలు శాకీబాయ్. ఎమ్మార్వో షాహిదా బేగం. ఎంపీడీవో సంపత్ కుమార్. మండల అధికారులు, సర్పంచులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

37 ఏళ్ల ఉపాధ్యాయ సేవలకు ఘన వీడ్కోలు

నాగర్‌కర్నూల్ రూరల్, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి):

మూడు దశాబ్దాలకు పైగా విద్యాబోధనలో అంకితభావంతో సేవలందించి, ఎంతోమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన ఉపాధ్యాయుడు కీసం రఘునందన్ గౌడ్‌కు ఘనంగా వీడ్కోలు పలికారు. నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని గుడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా (ఎస్ఏ ఇంగ్లీష్) విధులు నిర్వహించిన ఆయన పదవీ విరమణ సందర్భంగా శుక్రవారం పాఠశాల ఆవరణలో సన్మాన మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునందన్ గౌడ్‌కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఏఏపీసీ చైర్మన్, విద్యార్థులు, కుటుంబ సభ్యులు, బంధువులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. 37 సంవత్సరాల 3 నెలల పాటు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా, వారి భవిష్యత్తుకు బాటలు వేసిన ఆయన సేవలను పలువురు కొనియాడారు. విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యంగా అంకితభావంతో పనిచేసిన రఘునందన్ గౌడ్ సేవలు చిరస్మరణీయమని ముఖ్య అతిథులు పేర్కొన్నారు. పదవీ విరమణ అనేది ఉద్యోగ బాధ్యతల నుంచి మాత్రమేనని, సమాజానికి అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. ఈ సందర్భంగా ఆయనకు కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా సన్మానం నిర్వహించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ నిరంజన్ రావు, జడ్చర్ల ఎంఈఓ మంజులాదేవి హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుర్మయ్య, ఉపాధ్యాయులు సాయిబాబా, భాస్కర్, అజీమ్, నాగరాజు, రమేష్, ఏఏపీసీ చైర్మన్, కుటుంబ సభ్యులు, విద్యార్థులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యం

– ఓటరు నమోదులో మర్రి కృషి అభినందనీయం: మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

నాగర్ కర్నూల్, అక్టోబర్ 30 (వుదయం బ్యూరో) : హైదరాబాద్–రంగారెడ్డి–మహబూబ్ నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి నివాసంలో కొనసాగుతున్న పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో మర్రి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు సమన్వయంతో ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ప్రతి గ్రామం, మండలంలో పట్టభద్రులను గుర్తించి వారికి మార్గదర్శకత్వం చేస్తూ నమోదు చేయించడం సంతోషకరమని పేర్కొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరు నమోదు కీలకమని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదయ్యేలా శ్రద్ధ తీసుకోవాలని, నమోదైన వారికి ఓటు హక్కుపై అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీ శ్రేణులన్నీ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన అజయ్ కుమార్

నారాయణపేట అక్టోబర్30(వుదయం ప్రతినిధి)

నారాయణపేట జిల్లా కేంద్రంలోని బ్రిలియంట్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి అజయ్ కుమార్ గత వారం రోజుల క్రితం నారాయణపేటలో జరిగిన జిల్లా స్థాయి ఎంపికలో తన ప్రతిభను చాటి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. గురువారం గద్వాల జిల్లాలో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలలో తన ప్రతిభను కనపర్చి ఉత్తమ క్రికెట్ అవార్డును అందుకున్నారు. శుక్రవారం నారాయణపేట పట్టణంలోని బ్రిలియంట్ పాఠశాలలో రాష్ట్రస్థాయిలో తన ప్రతిభను చాటిన అజయ్ కుమార్ ను పాఠశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ సాగర్ తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఆయా క్రీడా రంగాలలో పాటు చదువులో కూడా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు. చదువులో రాణిస్తూ క్రీడారంగంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డులు పొందుతున్నారని అన్నారు. తమ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించుకుంటున్నారని అన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రతి పని చాటిన విద్యార్థిని అభినందిస్తున్న పాఠశాల వైస్ ప్రిన్సిపల్ రవికుమార్, రాజేష్ గౌడ్, అజయ్, పిఈటి అనిల్ ,బైరం కొండ ఆశప్పలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి పాలమూరును కరువు జిల్లాగా ప్రకటించాలి

– సాయం అందించకపోతే సెక్రటేరియట్ ముట్టడిస్తాం: మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

నాగర్ కర్నూల్, అక్టోబర్ 30 (వుదయం బ్యూరో) : రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి పంట నష్టపరిహారం అందించకపోతే రైతులతో కలిసి సెక్రటేరియట్ ముట్టడిస్తామని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కరువు మండలాల జాబితాలో ఉమ్మడి జిల్లాలోని 15 మండలాలను చేర్చకపోవడం దారుణమన్నారు. ఆ 15 మండలాల్లో రైతులు సాగు, తాగునీటి కోసం ఉద్యమాలు చేస్తున్నా ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు.

కేవలం కరువు ప్రకటించడమే కాకుండా అధికారులతో సమీక్షలు జరిపి రైతులకు పంట నష్టపరిహారం, ప్రజలకు నిత్యావసర సరుకులతో కరువు సాయం అందించాలని డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వ హయాంలో కరువు సమయంలో సమీక్షలు జరిపి పరిహారం, సంక్షేమ పథకాలు అందించి ప్రజల ఇబ్బందులు తీర్చామని గుర్తుచేశారు.అచ్చంపేట నియోజకవర్గంలోని ఎత్తైన ప్రాంతాల్లో చెంచు పెంటల్లో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని, కేసీఆర్ హయాంలో మిషన్ భగీరథ ద్వారా, సోలార్ వ్యవస్థ బలోపేతంతో 24 గంటలు నీరు అందించామని తెలిపారు. తమ హయాంలో 2300 చెరువులను ప్రాజెక్టుల నీటితో నింపి భూగర్భ జలాలు పెంచడం వల్ల తాగునీటి సమస్య రాలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రాజెక్టుల ద్వారా నీటిని కూడా నింపడం లేదని విమర్శించారు.తెలంగాణ సాగునీటి శాఖలో అడ్వైజర్ గా ఆంధ్ర ప్రాంత అధికారి ఉండటం వల్ల ప్రాజెక్టులు పూర్తి కావడం లేదని ఆరోపించారు. రాబోయే యాసంగి పంటకు కూడా రైతులకు పరిహారం చెల్లించాలని, ఉపాధి హామీ పనులు ముమ్మరం చేయాలని, విద్యుత్, సాగు, తాగునీటి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ విలేకరులసమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటయ్య, మాజీ జడ్పీటీసీ శ్రీశైలం, కౌన్సిలర్లు గంగాధర్, జేపీ చారి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాబురావు, బీఆర్ఎస్ నేతలు షఫీ ఉల్లా ఖాన్, కేశవులు గౌడ్, ముమ్మడి నగేష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మృతి చెందిన మిత్రుడి కుటుంబానికి అండగా చిన్ననాటి స్నేహితులు

-రూ.71 వేల ఆర్థిక సహాయం అందజేత.. ప్రభుత్వంతో పాటు మానవతావాదులు ఆదుకోవాలని విజ్ఞప్తి

దుబ్బాక ప్రతినిధి (మిరుదొడ్డి) , అక్టోబర్ 30, వుదయం: ఆపదలో ఉన్న మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచి చిన్ననాటి స్నేహితులు మానవత్వాన్ని చాటుకున్నారు. మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామానికి చెందిన గుడికందుల స్వామి(35) వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్వామి చిన్ననాటి మిత్రులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. చిన్నప్పటి నుంచి అందరితో కలివిడిగా ఉంటూ స్నేహితులతో ఆప్యాయంగా మెలిగిన స్వామి అకాల మరణం చెందడం తమను తీవ్రంగా కలచివేసిందని మిత్రులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా స్వామి కుటుంబానికి తమ వంతు సాయంగా రూ.71 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతుడు స్వామికి భార్యతో పాటు ఐదేళ్ల కుమార్తె ఉన్నారని, కుటుంబానికి పెద్ద దిక్కును కోల్పోవడంతో వారి పరిస్థితి దయనీయంగా మారిందని స్నేహితులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని, మానవతావాదులు సైతం ముందుకొచ్చి కుటుంబానికి అండగా నిలవాలని వారు విజ్ఞప్తి చేశారు.

భూంపురం పాఠశాలలో 122 మంది విద్యార్థులకు రక్త గ్రూపుల నిర్ధారణ పరీక్షలు

భవిష్య భారత్ -- ఎస్‌బీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం

అయిజ అక్టోబర్ 30వుదయం ప్రతినిధి

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆరోగ్య సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో భవిష్య భారత్ సంస్థ, ఎస్‌బీఐ ఫౌండేషన్ సహకారంతో జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం భూంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రక్త గ్రూపుల నిర్ధారణ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మొత్తం 122 మంది విద్యార్థులకు రక్త గ్రూపుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు భీమేశ్వర రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు భవిష్య భారత్ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం ఎంతో ప్రయోజనకరమని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పవన్ రెడ్డి, డాక్టర్ ఇందు మైత్రి, ల్యాబ్ టెక్నీషియన్ యశోద, తరుణ్, దాసు, అరుణ పాల్గొన్నారు. అలాగే ఉపాధ్యాయులు ఉమాదేవి, శ్రీవాణి, రఫీ, రాజగోపాల్ రెడ్డి, భాస్కర్‌తో పాటు వివిధ తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి

కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించాలి.. వ్యసనాలకు దూరంగా ఉండేలా దిశానిర్దేశం చేయాలి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల, అక్టోబర్ 30:వుదయం బ్యూరో

విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేలా ఉపాధ్యాయులు అర్థమయ్యే రీతిలో బోధన అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. వెనుకబడిన సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించాలని ఆదేశించారు.

శుక్రవారం గద్వాల మండలం వీరాపూర్ గ్రామ సమీపంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి ఇటీవల నిర్వహించిన పరీక్షల ఫలితాలను, సబ్జెక్టుల వారీగా సాధించిన మార్కులను అడిగి తెలుసుకున్నారు. తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రత్యేక తరగతుల ద్వారా వారి అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ముఖ్యంగా గణితం, సైన్స్ సబ్జెక్టులపై విద్యార్థుల్లో ఆసక్తి పెరిగేలా ప్రయోగాత్మక బోధన చేపట్టాలన్నారు. గతేడాది పదో తరగతి ఫలితాల్లో సాధించిన విజయాల కంటే ఈ ఏడాది మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.

ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు తాము ఎంచుకున్న రంగాల్లో రాణించాలంటే అవసరమైన నైపుణ్యాలు పెంపొందించుకోవాలని, భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకునేందుకు తరచూ కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. డ్రగ్స్, బెట్టింగ్ వంటి వ్యసనాలు యువత భవిష్యత్తును దెబ్బతీస్తున్నాయని, విద్యార్థులు వాటి బారిన పడకుండా నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తూ ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, మంచి నడవడిక అలవర్చుకుని ఉత్తమ పౌరులుగా ఎదిగేలా దిశానిర్దేశం చేయాలని పేర్కొన్నారు. అనంతరం గురుకులంలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. ఏకరూప దుస్తులు, నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాల కొరత లేకుండా చూడాలని యాజమాన్యాన్ని ఆదేశించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, తాగునీరు కలుషితం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వాష్‌రూమ్‌లను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలన్నారు.

విద్యార్థులకు అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు అందించే వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రథమ చికిత్స కిట్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని, విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం తల్లిదండ్రులు విద్యార్థులను కలిసేందుకు అవకాశం కల్పించాలని, విద్యార్థుల వద్ద మొబైల్ ఫోన్లు ఉండకుండా నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి) : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు.పదర మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. వివిధ గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు, మౌలిక సదుపాయాల కల్పనపై సుదీర్ఘంగా చర్చించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎల్ నినో ప్రభావంతో వాతావరణంలో మార్పులు, వర్షపాతంపై దాని ప్రభావం, వ్యవసాయ రంగానికి ఎదురయ్యే సవాళ్లు, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించి, రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.

సమావేశంలో మండల అధికారులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.